## లంచగొండుల వివరాలు ఎసిబికి తెలపండి

ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నట్లు, లంచగొండితనానికి పాల్పడుతున్నట్లు ఎలాంటి సమాచారమున్నా అవినీతి నిరోధక శాఖకు తెలయజేయ వలసిందిగా ఎసిబి డైరెక్టర్ జనరల్ ప్రజలను కోరారు. సమాచారం అలందించిన వారుపేరు, వివరాలను గోప్యంగా ఉంచుతామని ఒక ప్రకటనలో తెలిపారు.

**వివరాలకు:**

డైరెక్టర్ జనరల్, అవినీతి నిరోధక శాఖ,
మొజంజాహి మార్కెట్ రోడ్, హైద్రాబాద్ -500 001
ఫోన్: (040) 2475132,



# దేశ టైమ్స్

DESHA TIMES
TELUGU DAILY
తెలుగు దినపత్రిక


## దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు

న్యూశాయంపేట : ఎండల తీవ్రత నుంచి బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రంఎంతో దోహదపడుతుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండు సదానందం అన్నారు. 31వ డివిజన్ న్యూశాయంపేట జంక్షన్లో ప్రజా సేవా సమితి వ్యవస్థాపకులు వేల్పుల వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా సదానందం మాట్లాడుతూ బెస్ట్ సిటిజన్ అవార్డు గ్రహిత వేణుగోపాల్ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం స్పూర్తిదాయకమన్నారు. యువతను ఏకతాటిపై నడిపించడంలో ప్రజా సేవ సమితి ఫౌండేషన్ ఏర్పాటు చేసి ప్రజలకు సేవలందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జానకీరాములు, శ్రీనివాస్, సందీప్, పాతిమాచారి, అమర్, సురేందర్ పాల్గొన్నారు.


నల్లగొండ | సంపుటి:16 | సంచిక:79 | ఎడిటర్: సయ్యద్ పాష | 04-04-2026 శనివారము | పేజీలు :8 | వెల:1/-


# దక్షిణాసియా వస్త్ర రాజధానిగా తెలంగాణ: సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం కేవలం ఐటీ, ఫార్మా రంగాల్లోనే కాకుండా, ప్రపంచ వస్త్ర రంగంలోనూ అగ్రగామిగా ఎదగడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇవాళ హైటెక్స్‌లో జరిగిన 13వ ఏషియన్ టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్ 2026 ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణను దక్షిణాసియా టెక్స్‌టైల్ రాజధానిగా తీర్చిదిద్దడం మా ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. వరంగల్‌లో ఏర్పాటు చేసిన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఉందని, ఇందులో అనేక అపారెల్ పార్కులు ఉన్నాయని సీఎం తెలిపారు. టెక్స్టైల్స్ కేవలం పరిశ్రమే కాదు.. చేనేతలకు జీవితం. దక్షిణాసియా టెక్స్టైల్స్ క్యాపిటల్గా తెలంగాణను తీర్చిదిద్దుతాం. ప్రపంచంలోనే ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్గా హైదరాబాద్ మారింది. చిత్ర పరిశ్రమను ప్రోత్సహిస్తాం. పర్యావరణ పరిరక్షణే మా తొలి ప్రాధాన్యం అని సీఎం అన్నారు. నాణ్యమైన పత్తి ఉత్పత్తిలో తెలంగాణ అగ్రగామిగా ఉందని, ఇక్కడి పత్తికి అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి పేరుందని పేర్కొన్నారు. లండన్, పారిస్, దుబాయ్ వంటి ఫ్యాషన్ నగరాల్లో తెలంగాణలో తయారైన దుస్తులు మెరవాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వ వినూత్న ప్రయోగానికి శ్రీకారం తెలంగాణలో ప్రభుత్వ పాలనను ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా రేవంత్ రెడ్డి సర్కార్ ఒక వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ సేవలు, ధ్రువపత్రాల కోసం మీ-సేవ, ఇంటర్నెట్ కేంద్రాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, వాటన్నింటినీ అరచేతిలోని సెల్‌ఫోన్‌లోకి తీసుకొచ్చేందుకు 'వాట్సాప్ చాట్‌బాట్' విధానాన్ని ప్రారంభించింది. ఇందుకోసం ప్రత్యేకంగా 80969 58096 అనే వాట్సాప్ నంబర్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ ఒక్క నంబర్‌తోనే రాష్ట్రంలోని దాదాపు అన్ని ప్రభుత్వ సేవలను పొందేలా 'వన్ స్టాప్ షాప్' తరహాలో దీనిని రూపొందించారు. ప్రజలు ఈ వాట్సాప్ నంబర్‌కు అని మెసేజ్ పంపితే చాలు, వివిధ సేవలతో కూడిన ఒక మెనూ ప్రత్యక్షమవుతుంది. ప్రస్తుతం మీ-సేవ పోర్టల్‌లో లభించే కులం, ఆదాయం వంటి సర్టిఫికెట్లకు దరఖాస్తు చేసుకోవడం, వాటి స్టేటస్ తెలుసుకోవడం, మున్సిపల్ పన్నులు చెల్లించడం వంటి సేవలు అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటు రెవెన్యూ, విద్యుత్, పౌరసరఫరాల శాఖలకు సంబంధించిన కీలక సమాచారం కూడా పొందవచ్చు. ఇటీవల ఇంటర్, పదో తరగతి, ఇతర ప్రవేశ పరీక్షల హాల్ టికెట్లను కూడా ఇదే వాట్సాప్ ద్వారా అందించి ప్రభుత్వం విజయవంతంగా పరీక్షించింది. సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన సీఎం తెలంగాణ గ్రూప్-1 నియామకాలపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ తీర్పును స్వాగతిస్తూ ప్రభుత్వం పారదర్శకతకు ఇది గుర్తింపని పేర్కొన్నారు. నియామకాలలో అక్రమాలు జరిగాయంటూ కొందరు అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించి, పరీక్షలను మళ్లీ నిర్వహిం చాలని డిమాండ్ చేశారు. గతంలో హైకోర్టు ఈ నియామకాలను కొనసాగించవచ్చని తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఈ కేసును పరిశీలించిన సుప్రీంకోర్టు జోక్యం చేసుకోలేమని పేర్కొంటూ పిటిషన్లను డిస్మిస్ చేసింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా స్పందిస్తూ, ఈ తీర్పు తెలంగాణ ప్రభుత్వ పారదర్శకతకు నిదర్శనమని తెలిపారు. సంవత్సరాలుగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న గ్రూప్-1 అభ్యర్థులకు ఇది పెద్ద ఊరట అని పేర్కొన్నారు. ప్రభుత్వం త్వరితగతిన నోటిఫికేషన్ ఇచ్చి, పరీక్షలు నిర్వహించి, నియామక పత్రాలు అందజేసిందని చెప్పారు. ఈ ప్రక్రియను అడ్డుకోవాలనుకున్న కుట్రలను ఎదుర్కొని, యువతను రాష్ట్ర నిర్మాణంలో భాగస్వాములను చేసినట్లు వెల్లడించారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేసి, నిరుద్యోగ యువతలో విశ్వాసం కలిగించామని పేర్కొంటూ, నియామక ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేసిన ఛైర్మన్, సిబ్బందికి అభినందనలు తెలిపారు.

# మహబూబ్‌నగర్ ప్రాజెక్ట్ 90 శాతం పూర్తి చేశాం: హరీష్‌రావు



మహబూబ్‌నగర్ : బీసీలకు ,కుర్వ, గొల్ల, కురుమలకు రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య( జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణంలో కొమురయ్య విగ్రహానికి మాజీ మంత్రులు హరీష్ రావు, శ్రీనివాస్ గౌడ్ , లక్ష్మారెడ్డి , ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే అంజయ్య యా దవ్ తదితరులు నివాళులు అర్పించారు. తెలంగాణ పర్యాటకంఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ బీసీలకు వేల కోట్ల బడ్జెట్ ఇస్తామని కేవలం రూ. 7 కోట్ల మాత్రమే నిధులు ఖర్చు చేసి నట్టు అధికారుల లెక్కలు చెబుతున్నాయని తెలిపారు. శాసన సభలో రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీసినట్టు వెల్లడించారు. యాదవులకు గొర్లు ఇస్తామని, నగదు బదిలీ పథకం అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని తెలిపారు. కనీసం మంత్రి వర్గంలో అవకాశం కల్పించలేదని చెప్పారు. దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతి కార్యక్రమాలు అధికారికంగా నిర్వహించాలని శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్ కేసీఆర్‌ను కోరితే వెంటనే అధికారికంగా నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చినట్టు చెప్పారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ వచ్చబడాలని ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు హరీష్ రావు అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. గతంలో 14 రోజులకు ఒకసారి నీళ్లు రాగా బీఆర్ఎస్ హయాంలో ప్రతి రోజు నీళ్లు ఇచ్చామని వివరించారు. రోడ్లను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేమని, సాగు నీరు అందించేందుకు పూర్తి ప్రయత్నాలు చేసామని తెలిపారు. మహబూబ్ నగర్ ప్రాజెక్ట్ 90 శాతం పూర్తి చేశామని వెల్లడించారు. రాజకీయంగా బీసీలకు సమాన అవకాశాలు కల్పించాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు ఇస్తామని మోసం చేశారని తెలిపారు .విద్య,ఉద్యోగాల్లో కూడా రిసర్వేషన్ ఇవ్వడం లేదని ఆరోపించారు.

## బీఆర్ఎస్ ఖాళీ.. బీజేపీకి చోటు లేదు: టీపీసీసీ చీఫ్



హైదరాబాద్, : తెలంగాణ రాజకీయాలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఉనికి కోల్పోయిందని, బీజేపీకి రాష్ట్రంలో స్థానం లేదని ఆయన అన్నారు. గాంధీ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని రకాల కుట్రలు పన్నినా.. కాంగ్రెస్‌పై ప్రజలకు ఎంతో నమ్మకం ఉంది. అందుకు ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలే నిదర్శనమని అన్నారు. మహేశ్ గౌడ్ మాట్లాడుతూ.. ' బీఆర్ ఎస్ పార్టీలో కొంత కాలంగా అంతర్గత కలహాలు కొనసాగుతున్నాయి. కేసీఆర్ కుటుంబంలో విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. కవిత వేరు కుంపటి పెట్టుకోవడంతో బీఆర్ఎస్ పరిస్థితి రోడ్డున పడింది. పార్టీలో కేటీఆర్, హరీశ్ రావు మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది. మాజీ సీఎం కేసీఆర్ రాజకీయాలకు దూరమై.. కేవలం తన ఫామ్‌హౌస్‌కే పరిమిత మయ్యారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా బీజేపీ.. దేవుళ్ల పేరు చెప్పి ఓట్లు అడుగుతోంది. ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారు.. అందుకే ఆ పార్టీని దూరం పెడుతున్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుంది. రాష్ట్రంలో 100 సీట్లు ఖాయం' అని అన్నారు.

# ఎల్పీజీ సిలిండర్ల రాకెట్ ముఠా గుట్టురట్టు..



ముంబై, మహారాష్ట్రలోని ఛత్రపతి శాంభాజీనగర్ జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న ముఠాను అరెస్టు చేశారు. హిందూ పెట్రోలియం సంస్థకు చెందిన ట్యాంకర్ల నుంచి స్మగ్లర్లు గ్యాస్ చోరీ చేస్తున్నారు. అయితే వారి వద్ద నుంచి సుమారు 1.26 కోట్ల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. సమాచారం అందుకున్న మహారాష్ట్ర రాష్ట్ర స్థాయి విజిలెన్స్ అధికారులు.. ఓ ప్రాంతంపై శుక్రవారం ఆకస్మిక దాడి నిర్వహించారు. కోజేవాడి శివార్ ప్రాంతంలో ఏప్రిల్ రెండో తేదీ రాత్రి రెయిడ్ చేపట్టారు. గణేశ్ బెల్లాలి అనే ఆఫీసర్ నేతృత్వంలో ఆ సోదాలు జరిగాయి. అయితే హెచ్‌పీసీఎల్ ట్యాంకర్లకు చెందిన సీల్ తీసి చిన్న ట్యాంకర్లలో గ్యాస్ దొంగలించి తీసుకెళున్న ముఠాను పట్టుకున్నారు. చిన్న ట్యాంకర్లతో పాటు కమర్షియల్, డొమెస్టిక్ సిలిండర్లకు ఆ ఇంధనాన్ని ఎక్కిస్తున్న సమయంలో స్మగ్లర్లను పట్టుకున్నారు. 43 5921 , 5747 నెంబర్లతో ఉన్న రెండు ట్యాంకర్లను విజిలెన్స్ అధికారులు సీజ్ చేశారు. గ్యాస్ స్మగ్లర్లు సుమారు 35,220 కేజీల ఎల్పీజీ ఎత్తుకెళ్తున్నట్లు గుర్తించారు. వీటితో పాటు 26 కమర్షియల్, డొమెస్టిక్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. సీజ్ చేసిన ఆస్తుల విలువ సుమారు 1.26 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. అయితే ఆ గ్యాస్ సుమారు 2480 పేద కుటుంబాలకు సరిపోతుందని పేర్కొన్నారు. సాధారణ ప్రజల వంట కోసం ఏర్పాటు చేసిన గ్యాస్‌ను దొంగలించి మాఫియా వ్యక్తులు డబ్బు సంపాదించుకుంటున్నారని ఓ అధికారి పేర్కొన్నారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడం, హోర్ముజ్ జల సంధి నుంచి ఇంధన సరఫర నిలిచిపోవడం వల్ల దేశవ్యాప్తంగా గ్యాస్ కొరత ఏర్పడింది. దీన్ని అదునుగా తీసుకున్న మాఫియా.. గ్యాస్‌ను దొం గలిస్తున్నట్లు తేల్చారు.

## కల్తీ మామిడి పండ్లతో తస్మాత్ జాగ్రత్త!: సజ్జనార్



హైద్రాబాద్: వేసవి సీజన్ ప్రారంభమైందంటే చాలు.. సీజనల్ ఫ్రూట్ మామిడికి ఎనలేని ఆదరణ లభిస్తుంది. పండ్లలో రారాజుగా ప్రసిద్ధి చెందిన మామిడిలో రుచి, పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని వ్వడమే కాకుండా జీర్ణక్రియనూ మెరుగు పరుస్తాయి. అయితే.. ఇదే అదనుగా కొందరు వ్యక్తులు కల్తీ మామిడి విక్రయాలకు పాల్పడటం ఆందోళనకు గురిచేసే విషయం. మామిడి పండ్లను రసాయనాలతో(కాల్షియం కార్బైడ్) కృత్రిమంగా పండించి విక్రయిస్తున్న వ్యాపారుల పట్ల జాగ్రత్త అవసరం. ఈ కల్తీ పండ్ల వల్ల ఆరోగ్య సమస్యలు రావడమే కాకుండా క్యాన్సర్ ముప్పు పొంచి ఉంటుందం టున్నారు నిపుణులు. ఈ విషయమై హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ.సజ్జనార్ ఎక్స్ వేదికగా స్పందించారు. వేసవి కాలం రాకతో పండ్లలో రారాజు మామిడి మార్కెట్‌లో సందడి చేస్తోందని సజ్జనార్ అన్నారు. అయితే.. నోరూ రించే ఈ ఫలాల మాటున ప్రాణాంతకమైన విషకోరలు దాగున్నాయన్న నిజాన్ని ప్రజల మరవకూడదని హెచ్చరిస్తూ.. 'కల్తీ మామిడి పండ్లతో తస్మాత్ జాగ్రత్త!' అని ఎక్స్ వేదికగా వివరించారు. మార్కెట్లలో ఎక్కడైనా కల్తీ మామిడి పండ్లను విక్రయించినా, ఆ సమాచారం తెలిసినా వెంటనే డయల్ 100కి గానీ, హెచ్-ఫాస్ట్ ఫోన్ నంబర్ 8712661212కు కాల్ చేయాలని సూచించారు సజ్జనార్.

# ఫిర్యాదుదారులకు భరోసా కల్పించాలి: ఎస్పీ




సూర్యాపేట : పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల మర్యా దగా ప్రవర్తిస్తూ వారికి భరోసా కల్పించాలని సూర్యా పేట జిల్లా ఎస్పీ కె.నరసింహ సిబ్బందికి సూచించారు. సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, రికార్డ్స్, ఫిర్యాదుల నిర్వహణ, కమాండెంట్ కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో మాట్లాడి ఫిర్యాదులపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యలపై సమాచారం అందిన వెంటనే వేగంగా స్పందిస్తూ బాధితుల వద్ద నుండి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. సామాజిక కార్యక్రమాల ద్వారా ఎప్పటి కప్పు డు ప్రజలకు అందుబాటులో ఉండా లని, సైబర్ మోసాలు, రోడ్డు ప్రమాదాలు, మహిళల భద్రతపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. పోలీస్ సిబ్బంది జట్టుగా పనిచేసి మంచి ఫలితాలు సాధించాలన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడానికి ఆపరేషన్ రోప్ సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతలో భాగంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, ఎస్ఐలు ఏడుకొండలు, ఐలయ్య, మహేందర్‌నాథ్, శివతేజ పాల్గొన్నారు.

# ఫీజుల నియంత్రణపై మాట్లాడలేదు: కవిత



హైదరాబాద్,: రాష్ట్రంలో స్కూల్ ఫీజుల గొడవ నడుస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. శుక్రవారం మీడియా తో మాట్లాడుతూ.. రాష్ట్రంలో 39,640 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. వీటిలో 12,061 ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయ న్నారు. సీబీఎస్సీ సెంట్రల్ సిలబస్ ఉన్న స్కూల్స్‌లో 25 నుంచి 30 శాతం ఫీజులు పెంచి ఇప్పటి నుంచే వసూలు చేస్తున్నా రన్నారు. బీఆర్ఎస్ ఉన్నప్పుడు ఫీజు నియంత్రణ చట్టం చేయాలని రేవంత్ రెడ్డి పదే పదే మాట్లాడారని గుర్తుచేశారు. ఎవరెంత తిన్నారంటూ అసెంబ్లీలో చర్చ చేసుకున్నారే తప్ప ఫీజుల నియంత్రణపై మాట్లాడలేదని విమర్శించారు. ప్రత్యేక అసెంబ్లీ నిర్వహించి ఫీజు నియంత్రణ చట్టం వెంటనే తేవాలని కవిత డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలన్నారు. ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ఫీజులను పెంచుతు న్నాయే తప్ప టీచర్లకు మాత్రం జీతాలు పెంచరని విమర్శించారు. ప్రైవేట్ కాలేజీల్లో ఆహార నాణ్యతను ప్రభుత్వం పట్టించుకోదా అని ప్రశ్నించారు. ప్రైవేట్ పాఠశాలలు, ఆసుపత్రులను సీఎం ప్రారంభిస్తున్నారని... వాళ్ళ దోపిడిని ఎంకరేజ్ చేస్తున్నారా అంటూ నిలదీశారు. ప్రైవేట్ స్కూల్స్ దోపిడీని కంట్రోల్ చేయాలని ప్రభుత్వాన్ని కవిత డిమాండ్ చేశారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే స్కూల్స్ ముందు ఆందోళనలు నిర్వహి స్తామని హెచ్చరించారు. 'అన్ని శాఖలకు ముఖ్యమంత్రే మంత్రిగా ఉండటం మన కర్మ' అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో తనను నిజామాబాద్‌కు పరిమితం చేశారని అన్నారు. ఆంధ్రా, నార్త్ ఇండియా వాళ్ళు ఇక్కడ విద్యా సంస్థలు నెలకొల్పినా తెలంగాణ వాళ్ళకే అవకాశం ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు.

# విజయం కోసం కష్టపడి పని చేయాలి: ప్రధాన మంత్రి మోదీ



న్యూఢిల్లీ: ఇవాళ(శుక్రవారం) కేరళం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత వరల్డ్ కప్ హీరో సంజు శాంసన్ పేరును ప్రస్తావించారు. టీ20 వరల్డ్ కప్ 2026 నాకౌట్‌లో సంజు శాంసన్ చెలరేగి ఆడాడని గుర్తు చేశారు. జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు అతడిలో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం మరింత బలపడ్డాయని తెలిపారు. జట్టుకు అతని అవసరం ఎక్కువగా ఉన్నప్పుడు, అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచాడని, ఇదే ఒక నిజమైన ఆటగాడి గుర్తింపు అని అన్నారు. ప్రతి క్రీడాకారుడికి ఈ లక్షణాలు ఉండాలని.. అప్పుడే విజయం మన ముంగిటకు వస్తుందని ఆయన తెలిపారు. భారత జట్టుకు అవసరమైనప్పుడల్లా గొప్ప ఆటగాడు రాణిస్తాడని, టీ20 ప్రపంచ కప్ 2026 సమయంలో సంజు కూడా అలాగే వ్యవహరించడానికి వెల్లడించారు. కేరళం అసెంబ్లీ ఎన్నికల్లో ఓటింగ్ రోజున కూడా బీజేపీ కార్యకర్తలు ప్రతి ఇంటిని చేరుకోవాలని దిశా నిర్దేశం చేశారు. మీ అంకితభావం అత్యంత ముఖ్యమని, విజయం కోసం కష్టపడి పని చేయాలని కోరారు. సంజు తరహాలోనే పనిచేసి, పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. దీంతో సంజుపై ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. ఐపీఎల్ 2026లో భాగంగా ఇవాళ(శుక్రవారం) మరో ఆసక్తికర పోరుకు తెరలేవనుంది. ఐదుసార్లు ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ పటిష్ఠమైన పంజాబ్ కింగ్స్ జట్లు తలపడను న్నాయి. తొలి మ్యాచ్‌లో ఓడిన సీఎస్కే.. ఈసారి తన హోం గ్రౌండ్ చెపాక్‌లో బోణీ కొట్టాలని పట్టుదలగా ఉంది.

## అమెరికా ఆర్మీ తాత్కాలిక చీఫ్‌గా క్రిస్టోఫర్ లానీవ్

న్యూయార్క్: అమెరికా ఆర్మీ తాత్కాలిక చీఫ్‌గా జనరల్ క్రిస్టోఫర్ లానీవ్ బాధ్యతలు తీసుకునే అవకాశం ఉన్నది. ప్రస్తుతం పెం టగాన్‌లో భారీ మార్పులు జరుగుతున్నాయి. ఆర్మీ చీఫ్ ర్యాండీ జార్జ్‌ను పదవి నుంచి రక్షణ శాఖ మంత్రి పీట్ హెగ్‌సెత్ తప్పిం చారు. 2023 నుంచి ర్యాండీ ఆ పదవిలో ఉన్నారు. అయితే గత ఏడాది నుంచి పెంట గాన్‌లో అనేక కీలక పోస్టుల్లో హెగ్‌సెత్ మార్పులకు శ్రీకారం చుట్టారు. ఆర్మీలో ఉన్న సీనియర్ పొజిషన్‌లో ఆ ఆఫీసర్ నాలుగే ళ్లు పని చేయాల్సి ఉంటుంది. కానీ పీట్ హెగ్ సెత్ చాలా వేగంగా పావులు కదుపుతూ .. పెంటగాన్‌లో మార్పులు చేస్తున్నారు.

# దేశ టైమ్స్

## సంపాదకీయం

### భూమి పైపొర పెద్ద పెద్ద భూఫలకాలుగా ఉంటుంది. ఇవి కదులుతూ ఉండే ప్రక్రియనే ప్లేట్ టెక్టానిక్స్ అంటారు....

స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్, బే ఆఫ్ బెంగాల్, పర్షియన్ గల్ఫ్ వంటి పేర్లు వినే ఉంటారు, వాటిని ప్రపంచపటంలో చూసే ఉంటారు.వీటిలో ఇటీవల వార్తల్లో ఎక్కువగా వినిపిస్తున్న పేరు స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్.అక్కడ ఉద్రిక్తత పెరిగినప్పుడల్లా ప్రపంచ చమురు సరఫరా గురించి చర్చ మొదలవుతుంది. గల్ఫ్, బే కూడా తరచుగా వినిపిస్తూనే ఉంటాయి.అసలు ఏమిటీ స్ట్రెయిట్? గల్ఫ్ అని దేనిని అంటారు? బే అంటే అర్థమేంటి? వీటి మధ్య తేడాలేంటిప్రపంచపటం చూస్తే సముద్రం, బే(అఖాతం), గల్ఫ్(సింధుశాఖ), స్ట్రెయిట్(జలసంధి) అన్నీ ఒకేలా కనిపిస్తాయి.కానీ, భౌగోళిక శాస్త్ర ప్రకారం అవన్నీ ఒకటి కాదు. నీటి భాగం ఆకారం ఎలా ఉంది? దాని చుట్టూ భూభాగం ఎంతవరకు ఉంది? సముద్రంతో అది ఎలా కలుస్తోంది? వంటి లక్షణాల ఆధారంగా పేర్లు మారుతాయి.అందుకే ఒక చోట బే, మరో చోట గల్ఫ్, ఇంకొక చోట స్ట్రెయిట్ అనే పేర్లు కనిపిస్తాయని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ మాజీ డైరెక్టర్ డాక్టర్ కేఎస్ఆర్ మూర్తి తెలిపారు.ఈ విషయాలపై బీబీసీతో మాట్లాడారు డాక్టర్ మూర్తి. ఆయన అందించిన సమాచారం ప్రకారం..“ఈ పేర్ల వెనుక కోట్ల ఏళ్ల భౌగోళిక చరిత్ర ఉంది. ఒకప్పుడు భూమిపై ఖండాలన్నీ దగ్గరగా కలిసిన ఒకే భూభాగంలా ఉండేవి. తరువాత భూమి అంతర్భాగంలో జరిగిన మార్పుల వల్ల పగుళ్లు ఏర్పడ్డాయి. భూమి పైపొర పెద్ద పెద్ద భూఫలకాలుగా ఉంటుంది. ఇవి కదులుతూ ఉండే ప్రక్రియనే ప్లేట్ టెక్టానిక్స్ అంటారు. ఈ భూఫలకాల కదలికల వల్ల ఖండాలుగా విడిపోయాయి.””భూమి లోపల ఒత్తిడి పెరిగిన చోట పైపొరలో చీలికలు ఏర్పడతాయి. వీటినే ఫాల్ట్ జోన్స్ అంటారు. ఈ చీలికల మధ్య సముద్రపు నీరు చేరి గల్ఫ్, బే, స్ట్రెయిట్స్ ఏర్పడ్డాయి’ అని డాక్టర్ మూర్తి తెలిపారు.ఇటీవల కాలంలో నిత్యం చర్చల్లో ఉంటున్న హార్ముజ్ జలసంధి ( స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్) కూడా ఇలా ఏర్పడిందే.ప్రపంచ చమురు రవాణాలో కీలకమైన ఒక ఇరుకైన సముద్ర మార్గం హార్ముజ్ జలసంధి. అక్కడ ఉద్రిక్తత పెరిగినప్పుడల్లా ప్రపంచ మార్కెట్లపై ప్రభావం కనిపిస్తుంది.స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్ అనేది ఇరాన్, యూఏఈ, ఒమెన్ దేశాల మధ్యలో ఉన్న సన్నని సముద్ర మార్గం.ఒక వైపు పర్షియన్ గల్ఫ్ , మరో వైపు గల్ఫ్ ఆఫ్ ఒమెన్ ఉంటాయి.ఈ రెండింటిని కలిపే సన్నటి ఇరుకైన దారి ఇదే. అందుకే దీనిని “స్ట్రెయిట్ “ అంటారు.రెండు పెద్ద నీటి భాగాలను కలిపే సన్నని సహజ జల మార్గమే స్ట్రెయిట్ లేదా జలసంధి అని డాక్టర్ మూర్తి చెప్పారు.మూడు వైపులా భూభాగం కొంతవరకు చుట్టుముట్టి, ఒక వైపు సముద్రానికి విస్తారంగా తెరుచుకుని ఉండే నీటి భాగాన్ని బే అంటారు. సముద్రం భూమిలోకి కొంతవరకు లోపలికి వచ్చినట్టుగా దీని ఆకారం కనిపిస్తుంది.బంగాళాఖాతం (బే ఆఫ్ బెంగాల్), అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కో బే అందుకు ఉదాహరణలు.బే సాధారణంగా వెడల్పుగా ఉంటుంది. ఇరుకుగా ఉండవు. కొన్ని బేల్లో పెద్ద నదులు చేరుతాయి కాబట్టి అక్కడ మట్టి ఎక్కువగా పేరుకుపోతుంది. ఉదాహరణకు బే ఆఫ్ బెంగాల్‌లోకి గోదావరి, కృష్ణా వంటి నదులు కలుస్తాయి.బే కూడా సముద్రపు భాగమే. బంగాళాఖాతం ఉదాహరణగా తీసుకుంటే ఇది భారత్, బంగ్లాదేశ్, మియన్మార్ మధ్య విస్తరించిన భారీ సముద్ర భాగం.గల్ఫ్ సాధారణంగా బేతో పోలిస్తే లోతుగా ఉంటుంది. చుట్టూ భూభాగం ఎక్కువగా ఉండి, సముద్రంతో కలిసే భాగం సన్నగా ఉండొచ్చు. పర్షియన్ గల్ఫ్ దీనికి ఉదాహరణ.కొన్ని గల్ఫ్‌లు ఫాల్ట్ లైన్స్ వెంట ఏర్పడటంతో అవి పొడవుగా కనిపిస్తాయి.సాధారణంగా బేలో సముద్రం భూమిలోకి వచ్చినట్లైతే, గల్ఫ్‌లో భూమే సముద్రాన్ని తనలోకి తీసుకున్నట్లుంటుంది.చానల్ అనేది నీటి ప్రవాహానికి సహజంగా ఉన్న దారి లేదా నౌకలు సులభంగా ప్రయాణించే మానవ నిర్మిత మార్గం. కొన్ని చానళ్లు నదులు, సముద్రాలు, దీవుల మధ్య సహజంగా ఏర్పడతాయి. మరికొన్ని చోట్ల నీటి లోతు పెంచి, వెడల్పు చేసి నౌకాయానానికి అనుకూలంగా మారుస్తారు.సూయజ్ కెనాల్ పూర్తిగా మానవ నిర్మితం. ఇది ఎర్ర సముద్రాన్ని (రెడ్ సీ) మధ్యధరా సముద్రం( మెడిటేరేనియన్ సీ)తో నేరుగా కలుపుతుంది. దీని వల్ల ఆఫ్రికా ఖండం చుట్టూ తిరగకుండా యూరప్-ఆసియా మధ్య నౌకాయానం చాలా వేగంగా మారింది. ప్రపంచ వాణిజ్యంలో దీనికి ప్రత్యేక ప్రాధాన్యం ఉంది.లాగూన్ అంటే సముద్రంతో స్వల్ప సంబంధం మాత్రమే ఉన్న, ఎక్కువ భాగం భూభాగం లేదా ఇసుక తిన్నెలతో వేరుపడిన నీటి భాగం. పూర్తిగా సముద్రం కాదు, పూర్తిగా సరస్సు కూడా కాదు.సాధారణంగా సముద్ర అలలతో ఏర్పడిన ఇసుక బార్లు లేదా తీర భూభాగం వల్ల నీరు ఒక ప్రాంతంలో ఆగిపోతుంది. ఒడిశాలోని చిల్కా లేక్ ఇందుకు ఉదాహరణ.సముద్రంతో చిన్న మార్గం ద్వారా సంబంధం ఉండటం వల్ల ఇక్కడి నీటిలో ఉప్పుతనం కాలానుగుణంగా మారుతూ ఉంటుంది.మహాసముద్రం(ఓషన్), సముద్రం(సీ) రెండూ ఉప్పునీటి భాగాలే అయినప్పటికీ, వాటి పరిమాణం, విస్తీర్ణం, చుట్టూ ఉన్న భూభాగం ఆధారంగా వేరవుతాయి.సాధారణంగా మహాసముద్రం అంటే, భూగ్రహంపై అత్యంత భారీస్థాయిలో విస్తరించిన పెద్ద నీటి భాగం. ఇవి ఖండాల మధ్య విస్తరించి ఉంటాయి. ప్రపంచ వాతావరణం, సముద్ర ప్రవాహాలు, ఉష్ణోగ్రతలపై భారీ ప్రభావం చూపుతాయి.ఉదాహరణకు పసిఫిక్ ప్రపంచంలోనే అతి పెద్ద మహాసముద్రం. అలాగే హిందూ మహాసముద్రం, అట్లాంటిక్ మహాసముద్రం కూడా ఖండాలను వేరుచేసే భారీ నీటి వ్యవస్థలే.ఇక సముద్రం అంటే, సాధారణంగా మహాసముద్రం కంటే పరిమాణంలో చిన్నవిగా ఉంటాయి. ఇవి చాలా సందర్భాల్లో ఖండాలకు దగ్గరగా, కొంతవరకు భూభాగంతో చుట్టుముట్టబడి ఉంటాయి. ఉదాహరణకు అరేబియన్ సముద్రం, బంగాళాఖాతం రెండూ హిందూ మహాసముద్రంలో భాగాలే.ఇదే మాదిరిగా ఎర్ర సముద్రం, నల్ల సముద్రం కూడా ప్రత్యేక పేర్లు ఉన్నప్పటికీ చివరికి మహాసముద్రాలతో అనుసంధానమై ఉంటాయి.‘వేర్వేరు పేర్లతో ప్రపంచ పటంలో నీటి భాగమంతా ఒకే నీలం రంగులో కనిపించినా, ప్రతి నీటి భాగం వెనుక కోట్ల ఏళ్ల భూమి చరిత్ర ఉంటుంది.భూమి కోట్ల సంవత్సరాలుగా మారుతూ వచ్చిన క్రమంలో సముద్రపు ఆకారాలు, భూభాగపు ఒత్తిళ్లు, టెక్టానిక్ మార్పులు కలిపి ఇవి ఏర్పడ్డాయి.బే, గల్ఫ్, స్ట్రెయిట్ వంటి నీటి భాగాలు లక్షల నుంచి కోట్ల ఏళ్ల పాటు జరిగిన సహజ భౌగోళిక మార్పుల ఫలితం. భూమి పైపొర కదలికలు, ఖండాలుగా వేరవడం, సముద్ర మట్టాల్లో మార్పులు, నదులు తెచ్చే మట్టి ఇవన్నీ కలిసి వాటి ఆకారాన్ని రూపొందిస్తాయి.అవసరమైతే నీటి మార్గాలను మనుషులు తవ్వి రూపొందించగలరు. వాటినే కెనాల్స్ అంటారు. సూయజ్ కెనాల్, పనామా కెనాల్ వంటివి. ఇవి ప్రపంచ వాణిజ్యంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి’ డాక్టర్ కేఎస్ఆర్ మూర్తి తెలిపారు.“సహజ నీటి భాగాలు కూడా శాశ్వతంగా ఒకేలా ఉండవు. గాలి, తీరం కోత, సముద్ర మట్టం పెరగడం, నదులు తెచ్చే మట్టి పేరుకుపోవడం వల్ల వాటి ఆకారాలు నెమ్మదిగా మారుతుంటాయి” అని డాక్టర్ కేఎస్ఆర్ మూర్తి చెప్పారు.


# తెర మీదకు ఇప్పుడు మరో మూన్..

హైద్రాబాద్: పెళ్లైన తర్వాత దంపతులు ఇద్దరు కలిసి ఏకాంతంగా వెళ్లే హనీమూన్ మీద అందరికి ఐడియా ఉండేదే. దీనికి భిన్నంగా జీవితభాగస్వామి ప్రెగ్నెన్సీ కన్ఫర్మ్ అయిన తర్వాత గర్భవతిగా ఉండే భార్యను తీసుకొని ప్రత్యేక టూర్ కు వెళ్లటం దానికి బేబీ మూన్ అన్న పేరును డిసైడ్ చేయటం తెలిసిందే. ఇప్పుడు మరో మూన్ తెర మీదకు వచ్చింది. అదే బడ్డీమూన్. ఇంతకూ మిగిలిన ‘మూన్’కు ఈ బడ్డీ మూన్ కు తేడా ఏమిటన్నది చూస్తే.. ఆసక్తికర అంశాలు వెలుగు చూస్తాయి. ~~ాఐజవతీఅంవఎవత్ తాజాగా రష్మిక.. విజయ్ దేవరకొండ తమ పెళ్లైన తర్వాత చేస్తున్న ఈ బడ్డీమూన్ ట్రిప్ తో దీని గురించి ఆరా మొదలైంది. ఈ కొత్త కాన్సెప్టు మీద ఆసక్తి పెరిగింది. ఇంతకూ ఈ బడ్డీమూన్ అంటే ఏమిటన్నది చూస్తే.. కొత్తగా పెళ్లైన జంటతో పాటు.. తమకు అత్యంత దగ్గరగా ఉండే స్నేహితులతో ట్రిప్ ప్లాన్ చేసుకోవటమే ఈ బడ్డీ మూన్. పెళ్లైన తర్వాత చేసే హ్యాంగ్ అవుట్ గా చెప్పాలి. గతంలో పెళ్లిళ్లు వీలైనంత ఎక్కువగా పెద్దలు కుదిర్చినవే ఉండేవి. దీనికి తోడు కొత్తగా పెళ్లైన వారి మధ్య పరిచయం.. చనువు.. చాలా తక్కువగా ఉండేది. దీంతో పెళ్లైన వెంటనే ఒక ట్రిప్ కు వెళ్లి వస్తే.. ఇరువురు ఒకరి గురించి మరొకరు తెలుసుకునే వీలుతో పాటు.. ఇద్దరు మరింత దగ్గర కావటానికి హనీమూన్ సాయం చేసేది. ఎవరికి వారు వారి ఆర్థిక పరిస్థితికి అనుగుణంగా స్వదేశంలో కానీ విదేశాల్లో కానీ ఈ హనీమూన్ ను ప్లాన్ చేసేవారు. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. పెళ్లికి ముందే కొంత టైం తీసుకోవటం.. పలుమార్లు కలవటం మొదలైంది. ఇక. లవ మ్యారేజ్ గురించి చెప్పాల్సిన అవసరమే లేదు. పెళ్లికి ముందు ఎక్కువకాలం ఒకరికొకరు బాగా తెలిసినప్పుడు.. వారి మధ్య చనువు.. దగ్గరితనం బాగా ఉండటం.. తీరికలేని పని ఒత్తిడి ఉన్న వేళ.. పెళ్లి వేళ హడావుడి పూర్తైన తర్వాత అత్యంత సన్నిహితులతో కలిసి ట్రిప్ ప్లాన్ చేయటమే ఈ బడ్డీమూన్ కాన్సెప్టుగా చెబుతారు. బాగా దగ్గరైన వారితో కలిసి చేసే పోస్ట్ వెడ్డింగ్ ట్రిప్ గా దీన్ని చెప్పాలి. దీనికి కారణం లేకపోలేదు. పెళ్లి వేళ.. తమ కోసం ఎంతో కష్టపడే తమ సన్నిహితులతో కలిసి సేద తీరటం.. పెళ్లి అనుకున్నప్పటి నుంచి పెళ్లి కార్యక్రమం జరిగే వరకు విపరీతమైన పని చేసే తమ వాళ్లతో ఒక ట్రిప్ వెళితే బాగుండటమే కాదు వారి మధ్య అనుబంధం మరింత పెరుగుతుంది. ఈ ట్రిప్ కారణంగా ఇద్దరు వ్యక్తుల మధ్యే కాదు.. వారిద్దరికి అన్ని సమయాల్లో అండగా నిలిచే పలువురితో మరింత దగ్గర కావటానికి వీలు ఉంటుంది. అంతేకాదు.. కొన్ని ట్రిప్ లకు ఇద్దరి కంటే కూడా నలుగురు ఉంటే ఆ సందడి వేరుగా ఉంటుంది. నిజానికి ఈ కాన్సెప్టు మనకు ఇప్పుడిప్పుడే పరిచయం అవుతున్నా.. విదేశాల్లో మాత్రం ఎప్పటి నుంచో ఉంది. కొందరు అయితే పెళ్లికి ముందు కూడా ఈ తరహా ట్రిప్ వేస్తుంటారు. సంతోషం.. బాధ అన్నింటిలోనూ దగ్గరగా ఉండే స్నేహితులతో కలిసి నాలుగు రోజులు ఒక ట్రిప్ వేస్తే ఆ ఆనందమే వేరుగా ఉంటుంది. నచ్చిన వారితో కలిసి కొత్త బంధాన్ని స్టార్ట్ చేయటం మరింత సరదాగా ఉంటుంది. ఈ సందర్భంగా తీసు కునే వీడియోలు.. ఫోటోలు మంచి మెమ రీస్ గా మారతాయి. బడ్డీమూన్ ను సింపుల్ గా చెప్పాలంటే.. ఏకాంతం..రొమాన్స్ మాత్రమ్మరీ కాదు.. ఫ్రెండ్స్.. ఫన్ లాంటివి జోడించిన ఒక భిన్నమైన బ్లెండ్ గా చెప్పాలి. అవకాశం వస్తే మీరూ ట్రై చేయండి.

# సైబర్ మోసాలు.. ఐదుగురు నిందితుల అరెస్ట్

హైద్రాబాద్: కంబోడియా నుంచి భారత ప్రజలపై సైబర్ నేరాలకు పాల్పడుతున్న నేరగాళ్లకు సిమ్ కార్డులు సప్లై చేస్తున్న కీలక సిండికేట్‌ను సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఛేదించింది. దుబాయ్‌లో మొదలై కంబోడియా వరకు విస్తరించిన భారీ సిమ్ కార్డ్, సైబర్ క్రైమ్ నెట్‌వర్క్‌ను ఛేదించి ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశారు. అమాయకుల ఆధార్, డాక్యుమెంట్లతో సిమ్‌లు తీసుకుని, వాటిని విదేశాలకు పంపిస్తూ రూ.కోట్లలో మోసాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు తెలిపారు. కంబోడియాకు 198 సిమ్ కార్డులు తరలింపు : సైబర్ నేరగాళ్లకు సహకరిస్తున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ముఖ్యంగా సైబర్ మోసగాళ్లకు సిమ్ కార్డులు అందిస్తున్న సిండికేట్‌ను సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఛేదించింది. గత నెల 31న సయ్యద్ అష్రఫ్ అలీ అనే వ్యక్తి రిజ్వాన్ అనే మరో నిందితుడి సూచనల మేరకు 198 సిమ్ కార్డులను కంబోడియాకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా, శంషాబాద్ విమానాశ్రయంలో ఇమ్మిగ్రేషన్ అధికారులు అతడిని అడ్డుకున్నారు. అనంతరం అతడిని సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులకు అప్పగించారు. 3 ఏళ్లలో 600కు పైగా సిమ్ కార్డులు : దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభిచగా విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. అష్రఫ్ అలిని విచారించిన పోలీసులు కంబోడియాలో ఉన్న కీలక వ్యక్తి నేతృత్వంలో రిజ్వాన్ పని చేస్తున్నట్లు గుర్తించారు. స్థానిక ఏజెంట్ల ద్వారా సిమ్ కార్డులను సేకరించే పనిని సమన్వయం చేస్తున్నట్లు గుర్తించారు. ఏజెంట్లు అమాయకుల నుంచి అక్రమంగా సిమ్ కార్డులను పొందుతున్నట్లు తెలిపారు. దర్యాప్తులో 2023 నుంచి ఇప్పటివరకు ఈ నెట్‌వర్క్ ద్వారా 6 వేర్వేరు సందర్భాల్లో 600కు పైగా సిమ్ కార్డులు అక్రమంగా విదేశాలకు తరలించినట్లు నిర్ధారించారు. ఈ కేసులో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశారు. పరిచయం అలా మొదలు : 2023లో సయ్యద్ అష్రఫ్ అలీ దుబాయ్ కు వెళ్లాడు. అక్కడ ఉత్తరప్రదేశ్‌కు చెందిన రిజ్వాన్‌తో పరిచయం ఏర్పడింది. ఆ సమయంలో అష్రఫ్ హోటల్‌లో పనిచేస్తుండగా రిజ్వాన్ దుబాయ్‌లో గేమింగ్ కాల్ సెంటర్‌లో పనిచేస్తున్నాడు. ఇండియన్ సిమ్ కార్డులు సరఫరా చేస్తే భారీ మొత్తంలో డబ్బు ఇస్తానని రిజ్వాన్ అష్రఫ్‌కు ఆఫర్ ఇచ్చాడు. ఈ ఆఫర్‌కు ఆకర్షితుడైన అష్రఫ్ సిమ్ కార్డులు సేకరించడం ప్రారంభించాడు. ఈ విధంగా సేకరించిన భారతీయ సిమ్ కార్డులను ఫిషింగ్, ఐడెంటీ దొంగతనం, ఇతరుల పేరుతో నటించడం, బెదిరింపుల ద్వారా డబ్బు దోచుకోవడం వంటి సైబర్ నేరాలకు ఉపయోగించారు. ఈ మొత్తం తతంగం పథకం ప్రకారం నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.నకిలీ డాక్యుమెంట్లతో సిమ్ కార్డులు : దేశంలోని పలు ప్రాంతాల్లో పని చేస్తున్న స్థానిక పాయింట్ ఆఫ్ సేల్ ఏజెంట్లు కమిషన్ కోసం అమాయకుల నుంచి, నకిలీ డాక్యుమెంట్లతో సిమ్ కార్డులు తీసుకుని ఈ గ్యాంగ్‌కు అందిస్తున్నారు. నిందితుల్లో సయ్యద్ సోహైల్, అతీక్ అహ్మద్, నూనె అశోక్ పాయింట్ ఆఫ్ సేల్ సెంటర్లను నిర్వహిస్తున్నారు. సోహైల్ జియోలో ప్రమోటర్‌గా పని చేస్తూ ఎయిర్‌టెల్ పీఓఎస్? నిర్వహిస్తున్నాడు. అతీక్, అశోక్ ఇద్దరూ ఎయిర్‌టెల్ పీఓఎస్ సెంటర్లు నడుపుతున్నారు. మరో నిందితుడు అర్వింద్ కుమార్ అలియాస్ షాహిద్ ఈ గ్యాంగ్‌కు కొరియర్‌గా పనిచేస్తున్నాడు. ప్రస్తుతం అతడు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అతనితో పాటు విదేశాల్లో ఉన్న మిగతా నెట్‌వర్క్ సభ్యులను పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.సంచార్ సాథి వెబ్‌సైట్‌లో చెక్ చేయండి : కాగా ఇలాంటి ముఠాల ద్వారా దేశ భద్రత, ఆర్థిక స్థిరత్వం, శాంతి భద్రతలకు తీవ్రమైన ముప్పుగా మారుతున్నాయి. నకిలీ లేదా అక్రమంగా పొందిన సిమ్ కార్డులను ఉపయోగించడం వల్ల నేరస్తులు గుర్తు తెలియకుండా పనిచేసే అవకాశం ఉంటుంది. దీంతో పోలీసులకు నేరాలను గుర్తిం చడం, నియంత్రించడం కష్టమవుతుంది. అయితే ఇటువంటి నేరాలపై సైబర్ సెక్యూరిటి బ్యూరో అప్రమత్తంగా ఉందని అధికారులు తెలిపారు. ప్రజలు తమ బ్యాంక్ ఖాతాలు తెరవడం లేదా సిమ్ కార్డులు తీసుకునే సమయంలో తమ వ్యక్తిగత డాక్యుమెంట్లను ఇతరులకు ఇవ్వకూడదని పోలీసులు హెచ్చరించారు. తమ పేరుతో ఎన్ని సిమ్ కార్డులు ఉన్నాయో తెలుసుకోవడానికి సంచార్ సాథి వెబ్‌సైట్‌ను చెక్ చేయాలని ఏదైనా అనుమానాస్పదంగా ఉంటే వెంటనే రిపోర్ట్ చేయాలని పోలీసులు తెలిపారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి చేరాలి: ఎమ్మెల్యే



దమ్మపేట, : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి చేరాలని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు . ప్రజాపాలన , ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామ సభల నేపథ్యంలో దమ్మపేట మండలంలోని పలు గ్రామపంచాయతీలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దమ్మపేటలో జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడం గ్రామ సభల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇటీవల ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు గ్రామాల్లో ప్రజల సమస్యలను గుర్తించి ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో పారదర్శకంగా బాధ్యతగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు .దమ్మపేట మండల కేంద్రం అన్ని రంగాల్లో ముందుండాలనే లక్ష్యంతో దమ్మపేటకు కమ్యూనిటీ హాలు , బస్టాండ్ అభివృద్ధి ,చెరువు అభివృద్ధి తదితర కార్యక్రమాలు చేపట్టడం జరిగి ందన్నారు. దమ్మపేట మండల కేంద్రాన్ని సుం దరంగా తీర్చి దిద్దాల్సిన భాధ్యత అధికారులు, ప్రజాప్రతిని ధులపైన ఉందన్నారు. పార్టీలకతీతం గా అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయటం జరుగుతుందన్నారు. దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి మాట్లాడుతూ గ్రామంలో వున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం ప్రజల అభిప్రాయాలను సేకరించి, తదనుగుణంగా అభివృద్ధి చేయటం జరుగుతుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. దమ్మపేటను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. దమ్మపేట బస్టాండ్ లో పెట్రోల్ బంక్ నిర్మాణానికి అనుమతి ఇవ్వకూడదని తీర్మానించటం జరిగింది . దమ్మపేటలో సీసీ కెమెరాలు, డ్రైనేజీ, పంచాయితీ స్థలంలో కాంప్లెక్స్ నిర్మాణం, లైబ్రరీ, శ్మశానవాటికకు ప్రహరీ గోడ, అర్హులైనవారికి ఇందిరమ్మ ఇళ్ళు, అంగన్వాడీలకు భవనాలు తదితర అంశాలు తీర్మానించటం జరిగింది . పెట్రోల్ బంక్ వద్దు -- బస్టాండ్ ముద్దు..ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా దమ్మపేటలో గురువారం జరిగిన గ్రామసభలో ప్రధానంగా బస్టాండ్ లో పెట్రోల్ బంక్ నిర్మాణంపై సుధీర్ఘ చర్చ జరిగింది. ఈ చర్చలో గ్రామస్తులందరూ ముక్త కంఠంతో బస్టాండ్ లో పెట్రోల్ బంక్ నిర్మాణం నిలిపివేయాలని , బస్టాండ్ ను పునరుద్ధరించి, ప్రతి బస్సు దమ్మపేట బస్టాండ్ కు వచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవీంద్ర రెడ్డి, ట్రాన్స్కో ఏఈ సాయి కిరణ్, వెటర్నరీ డాక్టర్ తేజా రాణి, ఏఈవో దీప్తి, పిహెచ్సి వైద్యులు మణిదీప్, సాయి కిరణ్, పంచాయితీ కార్యదర్శి బండి అనంత్ కుమార్, తేజా రాణి, గ్రామస్తులు పాల్గొన్నారు .

# చుక్కలు చూపిస్తున్న సిమెంట్, స్టీల్ ధరలు

హైద్రాబాద్: పశ్చిమాసియా యుద్ధ ప్రభావం నిర్మాణ రంగంపై పడుతోంది. ముడి చమురు సరఫరాలో అంతరాయం వల్ల సిమెంట్, స్టీల్ ధరలు పెరుగుతున్నాయి. పెట్రో ఉత్పత్తుల భారం వల్ల సిమెంట్ ఉత్పత్తి వ్యయం పెరుగుతోందని కంపెనీలు చెబుతున్నాయి. స్టీల్ ధర సైతం ఇప్పటికే 20 శాతానికి పైగా పెరిగింది. సిమెంట్ కంపెనీలు కూడా ధరలను పెంచి విక్రయిస్తున్నాయి. దీనివల్ల నిర్మాణ రంగంపై అదనపు భారం పడుతోంది. పెరిగిన సిమెంట్ ధరలు : పశ్చిమాసియా యుద్ధం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా చమురు కొరత తలెత్తింది. ప్రపంచ అవసరాల్లో 20 శాతం చమురు హర్మూజ్ జలసంధి మీదుగానే రవాణా అవుతోంది. ప్రస్తుతం నౌకలు పూర్తి స్థాయిలో రాకపోవడంతో వాణిజ్య, పరిశ్రమల సిలిండర్లపై అత్యధిక ప్రభావం పడింది. అంతేకాకుండా సిమెంట్ పరిశ్రమలో ఉపయోగించే పెట్రో ఉత్పత్తుల భారం పెరిగింది. దీనివల్ల 50 కేజీల సిమెంట్ బస్తాపై గరిష్టంగా రూ. 80 వరకు పెరిగింది. ఫ్యూయెల్ తో పాటు ప్యాకింక్ ధరపై ప్రభావం పడటం వల్ల ధరలు పెరిగాయి. పాలిమర్ కొరత వల్ల బ్యాగుల ఉత్పత్తి భారం పెరుగుతోంది.సామాన్యుడిపై ధరాభారం : ఇంటి నిర్మాణంలో సిమెంట్ ఖర్చు 5 నుంచి 10 శాతం వరకు ఉంటుంది. ఈ ధర పెరిగితే ఇంటి ఖర్చుపై ప్రభావం పడుతుంది. సిమెంట్, స్టీల్, ఇసుక వల్ల నిర్మాణ ధరలు తడిసి మోపడవుతున్నాయి. ఇప్పటికే తాపీ మేస్త్రీలు, కూలీల ధరలు పెరిగాయి. ముడి సరుకు ధరలు పెరగడం వల్ల సిమెంట్, స్టీల్ ధరలు పెరుగుతున్నాయి. స్టీల్ ధరలు టన్నుకు రూ. 20 వేలకు పైగా పెరిగినట్లు బిల్డర్లు చెబుతున్నారు. డిమాండ్ కు తోడు ఉత్పత్తి, సరఫరాలో ఖర్చు పెరగడంతో ధరలు పెరిగాయని కాంట్రాక్టర్‌లు వాపోతున్నారు. యుద్ధం ముగిస్తే ముడి చమురు సరఫరా యథావిధిగా కొనసాగుతుంది. ఉత్పత్తి వ్యయం, రవాణా ఖర్చులు తగ్గితే సిమెంట్, స్టీల్ కంపెనీలు సైతం ధరలను తగ్గించే అవకాశం ఉంటుంది.ఓ వ్యక్తి ఆవేదన ఇది : ‘సిమెంట్ ధర ఇప్పటికే రూ. 80 పెంచారు. దీంతో రూ. 370, రూ. 400 వరకు ఖర్చు చేసి కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఈ ధరలు ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నాయి. స్టీల్ రేటు రూ.ఐదు వేలు పెంచారు. ఈ యుద్ధం అంత త్వరగా ముగిసేటట్లు లేదు. ఇలాగే రెండు మూడు నెలలు కొనసాగితే మా బతుకులు చాలా ఘోరంగా తయారవుతాయి. అందువల్ల అధికారులు తగిన విధంగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాం’ అని ఓ వ్యక్తి ఆవేదన వ్యక్తం చేశారు. పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో ప్రపంచమంతా సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొంటోంది. ముఖ్యంగా వాణిజ్యపరమైన ఆంక్షలు కారణంగా ఇంధనం, ఇతర సరకుల రవాణాకు తీవ్ర ఆటంకం ఏర్పడటం వల్ల సరకుల కొరత ఏర్పడుతుంది. దీని ప్రభావంతో సిలిండర్, వంటనూనెల ధరలు పెరిగి సామాన్యుడికి భారంగా మారుతున్నాయి. రానున్న రోజుల్లో పెట్రోల్, డీజిల్ ధరలు మరింత పెరిగే అవకాశాలున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. తగిన నిల్వలు ఉన్నాయని ప్రభుత్వం భరోసా ఇస్తున్నప్పటికీ యుద్ధం ప్రభావం కొంత వరకు కనిపిస్తోంది.

# ఇన్స్యూరెన్స్ కంపెనీల 86 కోట్ల దోపిడీ..

నేపాల్ :పర్వతారోహణ అంటే ప్రాణాలకు తెగించి చేసే సాహసం. అలాంటి సాహసయాత్రలో ప్రాణ రక్షణగా నిలవాల్సిన వారే, స్వార్థం కోసం ట్రెక్కర్ల ప్రాణాలతో చెలగాటం ఆడడం అత్యంత అమానుషం. నేపాల్‌లోని ఎవరెస్ట్ ప్రాంతంలో వెలుగుచూసిన ఈ రూ. 186 కోట్ల (వి20 మిలి యన్లు) ఇన్సూరెన్స్ కుంభకోణం పర్యాటక రంగంలో పెను సంచలనం సృష్టిస్తోంది. బేకింగ్ సోడాను ఆహారంలో కలిపి కృత్రిమంగా అనారోగ్యాన్ని సృష్టించి, హెలీకాప్టర్ రెస్క్యూ పేరుతో బీమా సంస్థలను దోచుకుంటున్న ఈ ‘ఫేక్ రెస్క్యూ’ నెట్‌వర్క్ గురించిన మరిన్ని దిగ్భ్రాంతికరమైన వివరాలు ఇక్కడ ఉన్నాయి. ఈ స్కామ్‌లో ప్రధానంగా ట్రెక్కర్లకు తెలియకుండానే వారిని అనారోగ్యానికి గురిచేస్తున్నారు. ట్రెక్కర్ల ఆహారంలో అధిక మొత్తంలో బేకింగ్ సోడా లేదా కొన్నిసార్లు అనవసరమైన మందులు (డయామోక్స్ వంటివి) కలుపుతున్నారు. దీనివల్ల వాంతులు, కడుపునొప్పి, నీరసం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఎత్తయిన ప్రాంతం కావడంతో ఆ లక్షణాలను చూసి ట్రెక్కర్లు అది ప్రాణాంతకమైన ‘ఆల్టిట్యూడ్ సిక్నెస్’ అని భయపడతారు. ఆ భయాన్నే ఆసరాగా చేసుకుని షెర్పాలు, గైడ్లు వారిని హెలికాప్టర్ రెస్క్యూకు ఒప్పిస్తారు. ఇది కేవలం ఒక వ్యక్తి చేసిన పని కాదు, కొన్ని వ్యవస్థలు చేసిన పని ఈ స్కామ్‌లో ట్రెక్కింగ్ ఏజెన్సీలు, హెలీకాప్టర్ ఆపరేటర్లు, ఆసుపత్రులు, గైడ్లు ఒక జ ట్టుగా పనిచేస్తున్నారు.

# ఆధిపత్యానికి అస్థిరతే ఇంధనం!

అమెరికా, ప్రపంచం నేడు విరామంలేని ఉద్రిక్తతల వలయంలో ఉక్కిరిబిక్కిరవుతోంది.. ఎన్నడూ లేనంత అస్థిరతలో కొట్టు మిట్టాడుతోంది. ఒకవైపు శాంతి, సహకారం, అభివృద్ధి అనే మాటలు అంతర్జాతీయ వేదికలపై ప్రతిధ్వనిస్తుంటే.. మరోవైపు నేలపై యుద్ధాల మంటలు ఎగిసిపడుతున్నాయి. ఈ ఘర్షణలు కేవలం సరిహద్దుల వద్దే ఆగిపోవడం లేదు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లోకి, సాంకేతిక రంగాల్లోకి కూడా చొరబడుతున్నాయి. దేశాల మధ్య అవిశ్వాసం పెరుగుతోంది. అనిశ్చితి ఇప్పుడు ఒక ప్రాంతానికే పరిమితం కాకుండా, ప్రపంచవ్యాప్త వాతావరణంగా మారుతోంది. ఈ నేపథ్యం ఒక తప్పించుకోలేని ప్రశ్నను మన ముందుకు తెస్తోంది. అదేమిటంటే.. ఈ అస్థిరత యాదృచ్ఛికమా? లేక ఒక ప్రణాళికాబద్ధమైన రాజకీయ-ఆర్థిక ప్రక్రియలో భాగమా? ఈ ప్రశ్నకు సమాధానం కోసం వేర్వేరు ప్రాంతాల్లో జరుగుతున్న సంఘటనలను విడివిడిగా కాకుండా, ఒక సమగ్ర దృశ్యంగా చూడాలి.అలా చూసినపుడు దీనివెనుక ఒక స్పష్టమైన దిశ, ఒక కేంద్ర శక్తి కనిపిస్తుంది. ఆ శక్తి అమెరికా. ఇది వాదన కాదు, ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న విభిన్న పరిణామాలను పరిశీలిస్తే కనిపించే వాస్తవం. ముఖ్యంగా యూరప్‌లో, పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధాలు, ఇండో ఫసిఫి క్‌లో నెలకొన్న అలజడులు విషయాన్ని మరింత బలంగా ఎత్తిచూపుతున్నాయి.రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి అమెరికా పాత్ర కేవలం "పరిశీలకుడు" గానే లేదు, ప్రధాన నిర్వాహకుడిగా ఉంది. ఉక్రెయిన్‌కు భారీ సైనిక సహాయం, ఆయుధ సరఫరా, ఇంటెలిజెన్స్ మద్దతు.. ఇవన్నీ యుద్ధాన్ని త్వరగా ముగించడానికి కాకుండా, దీర్ఘకాలికంగా కొనసాగించడానికే దోహదపడుతున్నాయి. దీనిద్వారా అమెరికా రెండు కీలక ప్రయోజనాలను సాధిస్తోంది. ఒకటి, రష్యాను దీర్ఘకాలిక సైనిక-ఆర్థిక ఒత్తిడిలో ఉంచుతోంది. రెండు, యూరప్‌ను మళ్లీ తన భద్రతా కవచం కిందకు తెచ్చుకుంటోంది. అదే సమయంలో నాటో (చీూుూ)విస్తరణ కూడా వేగవంతమైంది. అంతేకాదు, రష్యా ఎనర్జీపై ఆధార పడిన యూరప్, ఇప్పుడు అమెరికా ూచీ+ దిగుమతులపై ఆధారపడే పరిస్థితికి చేరుకుంది. ఇది యుద్ధం వల్ల వచ్చిన అనుకోని పరిణామం కాదు. ఇది అమెరికా వ్యూహాత్మకంగా సాధించిన ఫలితం. మధ్య ప్రాచ్యం(వీఱఎంశ్రీవ జుఖర్)లో అమెరికా పాత్ర మరింత స్పష్టంగా ఉంది. ఇది ప్రపంచ రాజకీయాలకు హృదయం లాంటిది. అపారమైన చమురు, గ్యాస్ నిక్షేపాలతో పాటు ప్రపంచ వాణిజ్య మార్గాలకు ఇది ఆయువుపట్టు. ఇక్కడ శాంతి ఎప్పుడూ స్థిరంగా ఉండదు. ఎందుకంటే, ఇది కేవలం స్థానిక విభేదాల ఫలితం కాదు.ఇది ఆధిపత్య శక్తుల పోటీకి వేదిక. ఇక్కడి హోర్ముజ్ జలసంధి, సూయజ్ కాలువ వంటి మార్గాలు ప్రపంచ ఇంధన సరఫరాలో కీలకం. ఈ మార్గాలపై ప్రభావం చూపగలిగితే, ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపగలుగుతారు. అందుకే ఇక్కడి ఘర్షణలు ఎప్పుడూ ముగియవు. కాకపోతే వాటి రూపం మారుతుంది, పాత్రలు మారుతాయి, కానీ, అస్థిరత మాత్రం కొనసాగుతుంది. ఇక్కడ అమెరికా "బాహ్య శక్తి" కాదు, ప్రధాన జోక్యశక్తి. గత కొన్ని దశాబ్దాలుగా ఇక్కడ అమెరికా చేసిన సైనిక దాడులు, పాలక మార్పులు, ప్రత్యక్ష-పరోక్ష జోక్యా లన్నీ ఈ ప్రాంతాన్ని స్థిరంగా కాకుండా అస్థిరంగా ఉంచే వ్యూహంలో భాగాలే. ఈ అస్థిరత వల్ల అమెరికాకు మూడు ప్రధాన ప్రయోజనాలు లభిస్తున్నాయి. చమురు, గ్యాస్ ప్రవాహాలపై నియంత్రణ, ప్రాంతీయ శక్తులను పరస్పరం బలహీనపరచడం, తన సైనిక ఉనికిని శాశ్వతంగా కొనసాగించడం. హార్ముజ్ జలసంధి వంటి కీలక మార్గాల భద్రత పేరుతో అమెరికా తన నౌకాదళాన్ని నిరంతరం అక్కడ ఉంచుతోంది. అంటే, ఇక్కడ అమెరికా అస్థిరతను కేవలం ఉపయోగించడం కాదు, దాన్ని సృష్టించి కొనసాగిస్తోంది.ఇక ఇప్పటి ప్రపంచంలో మరో కీలక ప్రాంతం ఇండో-పసిఫిక్. కారణం-చైనా ఆర్థిక, సాంకేతిక, వ్యూహాత్మక ఎదుగుదల. ఇక్కడ జరుగుతున్న పరిణామాలను "సహజ పోటీ"గా చూపించే ప్రయత్నం జరుగుతోంది. కానీ, వాస్తవం అది కాదు. ఇక్కడ జరుగుతున్నది స్పష్టమైన వ్యూహం. చైనాను ఎదగనీయకుండా అడ్డుకోవడం. అమెరికా ఈ ప్రాంతాన్ని ఒక "యుద్ధరంగం"గా కాకుండా, ఒక "ఒత్తిడి వలయం"గా మార్చు తోంది. దక్షిణ చైనా సముద్రం (ూశీబ్ష్ర జష్త్రఱఅఋ ూaము)లో "స్వేచ్ఛా నావిగేషన్" పేరుతో అమెరికా నౌకాదళం నిరంతరం తిరుగుతూ ఉంటుంది. కానీ ఇది వాణిజ్య స్వేచ్ఛ కోసం కాదు, "నీ పరిధి ఇక్కడితో ముగుస్తుంది" అని చైనాకు ఒక స్పష్టమైన సంకేతం ఇవ్వడానికి. దక్షిణ చైనా సముద్రంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు కేవలం భౌగోళిక వివాదాలు కావు. ఇవి సముద్ర మార్గాలపై, వాణిజ్య నియంత్రణపై, మరియు ప్రభావ పరిధిపై అమెరికా పన్నుతున్న పన్నాగాలు.అమెరికా ఇక్కడ మిత్రదేశాలతో కలిసి రక్షణ ఒప్పందాలు కుదుర్చుకోవడం ద్వారా చైనాపై ఒక వ్యూహాత్మక ముట్టడి (వఅఎఱతీఎశ్రీవవవఅ)ని నిర్మిస్తోంది. సైనిక స్థావరాల విస్తరణ, సంయుక్త యుద్ధ విన్యాసాలు, సముద్ర మార్గాలపై పర్యవేక్షణ పెంపు ఇవన్నీ కలిపి ఒకే లక్ష్యంగా పని చేస్తున్నాయి. అది ఎదుగుతున్న చైనా శక్తిని నియంత్రించడం. ఇది ప్రత్యక్ష యుద్ధం కాదు. కానీ ఒక స్పష్ట మైన వ్యూహం. చైనాను చుట్టుముట్టి, దాని ప్రభావాన్ని పరిమితం చేయడం. ప్రత్యక్ష యుద్ధం లేకుండానే నిరంతర ఒత్తిడిలో ఉంచడం. అందుకే ఈ ఉద్రిక్తతలు సహజమైనవి కావు. అవి అమెరికా నిర్మిస్తున్న శక్తి సమీకరణాల ప్రత్యక్ష ఫలితాలు. ప్రపంచ అస్థిరతలో అమెరికా పాత్రను అర్థం చేసుకోవాలంటే, ఆర్థిక కోణాన్ని నేరుగా చూడాలి. యుద్ధాలు జరిగే ప్రతిచోట ఒక సాధారణ అంశం కనిపిస్తుంది. అదేమి టంటే లాభం. ఆయుధ పరిశ్రమలు విస్తరిస్తాయి. భద్రతా ఖర్చులు పెరుగుతాయి. ఇంధన ధరలకు రెక్కలు మొలుస్తాయి. డాలర్ ఆధిపత్యం బలపడుతుంది. ఈ పరిణామాలన్నిటి నుంచి ఒక స్పష్టమైన నిజం బయట పడుతుంది. అమెరికా ప్రపంచంలో అతిపెద్ద ఆయుధ సరఫరాదారు. యుద్ధాలు పెరిగితే అమెరికా ఆయుధ ఎగుమతులు పెరుగుతాయి. యూరప్, ఆసియా దేశాలు తమ రక్షణ ఖర్చులను పెంచి నప్పుడు, వాటి ప్రధాన లబ్ధిదారులు అమెరికా కంపెనీలే కావడం గమనార్హం. అంతేకాదు, ప్రపంచంలో అస్థిరత పెరిగితే పెట్టుబడులు "సురక్షిత మార్కెట్"గా భావించే అమె రికాకు వెళ్లే అవకాశాలు మెరుగవుతాయి. ఇది డాలర్ ఆధిపత్యాన్ని మరింత బలపరుస్తుంది. దీన్నిబట్టి ప్రపంచ అస్థిరత అమెరికాకు కేవలం రాజకీయ లాభం మాత్రమే కాదు, భారీ ఆర్థిక లాభం కూడా అని అర్థమవుతుంది. అంటే, యుద్ధాలు కేవలం సైనిక ఘర్షణలు మాత్రమే కాదు, అవి ఆర్థిక వ్యవస్థను పునర్వ్యవస్థీకరించే ప్రక్రియలు.అంతిమంగా సారాంశంలో గుర్తించాల్సింది ఏమిటంటే.. సామ్రాజ్యవాదానికి సంక్షోభం ఒక అవసరం. పెట్టుబడిదారీ శక్తులు తమ ఆధిపత్యాన్ని కొనసాగించుకోవడానికి ప్రపంచాన్ని నిరంతరం తమ ప్రయోజనాలకు అనుగుణంగా మలుచుకుంటాయి. ఈ ప్రక్రియ సహజంగానే ఉద్రిక్తతలను పెంచుతుంది, ఘర్షణలకు దారితీస్తుంది, యుద్ధాలకు అవకాశాలు సృష్టిస్తుంది. ప్రస్తుత ప్రపంచ పరిస్థితులను గమనిస్తే ఈ ధోరణి స్పష్టంగా కనిపిస్తుంది. ఇక్కడ సంక్షోభం వైఫల్యం కాదు, ఒక ప్రణాళిక. ప్రపంచాన్ని స్థిరంగా ఉంచడం కంటే, తమ నియంత్రిత అస్థిరతలో ఉంచడమే ఆధిపత్య రాజకీయాల అసలు లక్షణంగా మారింది. అందుకే అమెరికా ప్రతి యుద్ధాన్నీ స్వయంగా ప్రారంభించకపోయినా, వాటి చుట్టూ అందుకు అవసరమైన పరిస్థితులను నిర్మిస్తుంది, వాటిని కొనసాగిస్తుంది.వాటి ద్వారా వ్యూహాత్మక, ఆర్థిక లాభాలను సాధిస్తుంది. ఈ విధానంలో తుదిలక్ష్యం స్పష్టమే.. ప్రపంచ శక్తి సమీకరణాలను తనకు అనుకూలంగా ఉంచుకుంటూ, ఆధిపత్యాన్ని నిరంతరం పునరుద్ధరించుకోవడం. ఈ మొత్తం వ్యూహంలో అత్యంత బాధితులు ఎవరంటే.. ప్రజలే. ఈ సంక్షోభాలకు, సైనిక చర్యలకు మూల్యం చెల్లించేది అమెరికా కాదు.. ప్రపంచ ప్రజలు. సాధారణ ప్రజలు. యుద్ధాలు వాళ్ల ఇళ్లను ధ్వంసం చేస్తాయి. ఆర్థిక సంక్షోభాలు వాళ్ల ఉపాధిని విచ్ఛిన్నం చేస్తాయి. వారి జీవన వ్యయాలు మోయలేని భారాలవుతాయి. లక్షలాది మంది శరణార్థులుగా మారే పరిస్థితులూ వస్తాయి. అయితే ఈ బాధలేవీ ప్రపంచ రాజకీయాల్లో పెద్దగా ప్రతిధ్వనించవు. ఎందుకంటే అస్థిరత వల్ల లాభపడేవారికి ఇవి కేవలం "పర్యవసానాలు" మాత్రవే. ఈ నేపథ్యంలో నుంచి ప్రపంచాన్ని చూస్తే, అది యుద్ధాల సమాహారంగా కాదు.. ఒక వ్యూహంలో భాగంగా కనిపిస్తుంది. ప్రాంతాలు వేరు కావచ్చు. సంఘటనలు వేరు కావచ్చు. కానీ వాటి వెనుక ఉన్న లక్ష్యం ఒక్కటే.. వనరులను దోపిడీ చేయడం. తమ మార్కెట్‌ను విస్తరించుకోవడం, ప్రపంచాన్ని నియంత్రించడం. దేశాలను ఎంత అస్థిరంగా ఉంచితే, నియంత్రణ అంత సులభం. అప్పుడే ప్రతి యుద్ధం ఒక ఒత్తిడి సాధనంగా, ప్రతి సంక్షోభం దోపిడీకి ఒక అవకాశంగా మారుతుంది. అందువల్ల, ఇక్కడ అర్థం చేసుకోవాల్సింది ఏమిటంటే అస్థిరత ఒక పరిణామం కాదు-ఒక విధానం. అస్థిరత ఒక ప్రమాదం కాదు- ఒక ప్రణాళిక. అస్థిరత ఆధిపత్యానికి అత్యంత ప్రభావవంతమైన ఆయుధం. యూరప్, మధ్యప్రాచ్యం, ఇండో-పసిఫిక్.. ఇవన్నీ వేర్వేరు కథలు కావు.

# కాజల్ ఇలా అయిపోయిందేంటి?



ఒకప్పుడు టాలీవుడ్లో ఒక వెలుగు వెలిగిన కథానాయిక కాజల్ అగర్వాల్. తనతో పాటు అనుష్క శెట్టి, తమన్నా, సమంత లాంటి అగ్ర కథానాయికలు ఉన్నా.. తమిళం నుంచి త్రిష, నయనతార లాంటి వాళ్ల నుంచి పోటీ ఉన్నా.. తట్టుకుని టాప్‌లో కొనసాగింది కాజల్. తెలుగులో మాత్రమే కాక.. తమిళంలోనూ ఆమె టాప్ స్టార్లతో సినిమాలు చేసింది. హిందీలోనూ అడపాదడపా కొన్ని పెద్ద చిత్రాల్లో నటించింది. ఐతే హీరోయిన్ల కెరీర్ మరీ సుదీర్ఘంగా ఉండదన్న సంగతి తెలిసిందే.ఉన్నంతలో బాగానే కెరీర్‌ను పొడిగించుకోగలిగిన కాజల్‌కు ఈ మధ్య అవకాశాలు బాగా తగ్గిపోయాయి. అయినా సరే.. కాజల్‌ను ఆరాధించే అభిమానుల సంఖ్య తక్కువేమీ కాదు. ఆమెను వాళ్లందరూ ఉన్నత స్థాయిలోనే చూడాలనుకుంటారు. అలాంటి వాళ్లను నిరాశపరుస్తూ ఒక ఈవెంట్లో పాల్గొనడం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది.కాజల్ అగర్వాల్ తాజాగా ఒక మండీ హోటల్ ఓపెనింగ్‌కు వెళ్లింది. దానికి సోషల్ మీడియాలో పాపులర్ అయిన ఉప్పల్ బాలు సైతం గెస్ట్‌గా వచ్చాడు. అతడితో కలిసి కాజల్ ఒక రీల్ చేసింది. అందులో బాలు ఏం చెబుతుంటే అది చేసింది కాజల్.ఆమెను కలవడం గురించి ఎగ్జైట్ అవుతూ ఉప్పల్ బాలు పెట్టిన వీడియో వైరల్ అవుతోంది. కాజల్ రేంజ్ ఏంటి.. ఇలాంటి కార్యక్రమాలకు వెళ్లడమేంటి.. వ్యూస్ కోసం వెంపర్లాడే బాలు లాంటి వాళ్లను ఎంగేజ్ చేస్తూ వీడియో చేయడం ఏంటి అని చందమామ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో వాపోతున్నారు.ఈ వీడియోలో కాజల్ లుక్ కూడా ఏమంత గొప్పగా లేదు. ఒక సాధారణ అమ్మాయిలా కనిపించింది. దీంతో ఈ ఎవర్ గ్రీన్ బ్యూటీకి ఏమైంది అన్న ప్రశ్నలు కూడా వస్తున్నాయి. కాజల్‌కు ఇప్పుడు అవకాశాలు తగ్గి ఉండొచ్చు కానీ.. తన రేంజ్ వేరని.. ఆ స్థాయిని మెయింటైన్ చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఈ ఫీడ్ బ్యాక్‌ను ఆమె ఎంతమేర తీసుకుంటుందో చూడాలి.

# అనిల్ యానిమేషన్ మూవీ భవిష్యత్ కోసమా



టాలీవుడ్ లో రాజమౌళి తర్వాత అసలు ఫ్లాపే లేని దర్శకుడు అనిల్ రావిపూడి. ఇద్దరినీ పోల్చడం సబబు కాకపోయినా ఇండస్ట్రీలో మాట్లాడేది, డిమాండ్ సృష్టించేది సక్సెసే కాబట్టి ఇద్దరినీ ఒక వరసలో చూడాల్సి ఉంటుంది. మన శంకరవరప్రసాద్ గారు బ్లాక్ బస్టర్ ఆనందంలో ఉన్న అనిల్ త్వరలోనే వెంకటేష్ -- కళ్యాణ్ రామ్ ప్రాజెక్టుని సెట్స్ పైకి తీసుకెళ్లబోతున్న సంగతి తెలిసిందే. స్క్రిప్ట్ పనులు చివరి దశకు వచ్చాయని సమాచారం.ఒక షాకింగ్ అప్డేట్ ఏంటంటే అనిల్ రావిపూడి త్వరలో ఒక యానిమేషన్ ప్రాజెక్టు మీద వర్క్ చేయబోతున్నారట. జన నాయకుడు, టాక్సిక్, కేడి ది డెవిల్, చిరంజీవి -- బాబీ సినిమాల నిర్మాణ సంస్థ కెవిఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్ లో ఇది రూపొందుతుందని ఇన్ సైడ్ టాక్. ఇంకా అధికారిక ప్రకటన రాలేదు కానీ పనులైతే మొదలవ్వొచ్చని అంటున్నారు. కాకపోతే అనిల్ రెగ్యులర్ స్టైల్ లో ఫాస్ట్ గా అవ్వదు. ఓ రెండు సంవత్సరాలు టైం పట్టొచ్చని టాక్.కెరీర్ ఇంత దివ్యంగా ఉన్న టైంలో యానిమేషన్ ఎందుకనే అనుమానం సహజం. దానికి సమాధానం భవిష్యత్తు విజన్ అని చెప్పొచ్చు. రాబోయే రోజుల్లో టెక్నాలజీ, విజువల్ ఎఫెక్ట్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, గ్రాఫిక్స్ మొదలైనవి మూవీ మేకింగ్ లో కీలక పాత్ర పోషించనున్నాయి. ఆర్టిస్టులే లేకుండా కేవలం యానిమేషన్ తో తీసిన మహావతార్ నరసింహ ఎంత బ్లాక్ బస్టర్ అయ్యిందో చూశాం. అవతార్ లో మనం చూసేది సగం నిజం, సగం విజువల్ మాయ. ఈ నేపథ్యంలో అనిల్ రావిపూడి ఇందులో కూడా ఒక ప్రయత్నం చేసి చూద్దాం అనుకుని ఉండొచ్చు. యానిమేషన్ లో పరిమితులు హద్దులు ఉండవు. మనకు కావాల్సింది రావాల్సిన రీతిలో చక్కగా రాబట్టుకోవచ్చు. సరైన టీమ్ దొరకాలి అంతే. ముఖ్యంగా సూపర్ హీరోల కథలు, లార్జర్ థాన్ లైఫ్ స్టోరీలకు ఇది చాలా బాగుంటుంది. అందుకే అనిల్ రావిపూడి ఇది కూడా ట్రై చేద్దామని అనుకుని ఉండొచ్చు. కెవిఎన్ అంటే మేకింగ్ పరంగా ఎలాంటి రాజీ ఉండదు.అధికారిక ప్రకటన రాలేదు కాబట్టి ప్రస్తుతానికి ఇది హాట్ టాపిక్ గానే చూడాలి. నిజమైతే మాత్రం ఈ జానర్ లో అడుగు పెడుతున్న టయర్ 1 దర్శకుడిగా అనిల్ రావిపూడి పేరు ప్రత్యేకంగా నిలిచిపోతుంది. అలాని తన రెగ్యులర్ స్టయిల్ సినిమాలు పక్కన పెడతాడని అనుకోలేం. ఆ అవసరం రాదు కూడా. చక్కగా బాలన్స్ చేసుకోవచ్చు. తనకు సంబంధించి ఏదైనా న్యూస్ వస్తే వెంటనే స్పందించే అనిల్ మరిప్పుడు ఈ యానిమేషన్ టాక్ గురించి ఏమంటారో చూద్దాం.


# కార్మికులకు అన్యాయం చేస్తున్నారు: కవిత



హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికుల పొట్టకొడుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. చేనేత కార్మికులకు ఇచ్చిన విద్యా ర్థుల యూనిఫాంల ఆర్డర్‌ను ఏకపక్షంగా రద్దు చేయడంపై కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాల్సిన వారికి మేలు చేసేందుకే కార్మికులకు అన్యాయం చేస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఏటా సుమారు రూ.105 కోట్ల యూనిఫాంల ఆర్డర్ ఇచ్చేవారని.. ఇప్పుడు దాని రద్దుతో వేలాది మందికి ఉపాధి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతల ఉపాధి సంక్షోభంలో పడిం దని కవిత ధ్వజమెత్తారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని 393 చేనేత సహకార సంఘాలపై తీవ్ర ప్రభావం చూపనుందని.. కార్మికులు వీధిన పడే దుస్థితి వచ్చిందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ శాఖలకు చెందిన దుప్పట్లు, దుస్తులకు సంబంధించి రూ.200 కోట్ల ఆర్డర్లను కూడా తెలంగాణ చేనేతలకు ఇవ్వలేదని ఆరోపణలు గుప్పించారు.టెస్కోకు ఆర్డర్లు ఇవ్వకుండా సంస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేట్ వ్యక్తులకు లాభం చేకూర్చేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని రేవంత్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు కవిత. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే కార్మికులతో కలిసి పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు కల్వకుంట్ల కవిత.

# ప్రతిసారి గట్టి సమాధానం ఇచ్చాం: కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్

.కేరళ :భారత్‌పై నిరంతరం కుట్రలకు తెరతీసే పాకిస్తాన్‌కు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘాటు వార్నింగ్ ఇచ్చారు. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో పాకిస్తాన్ ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే ఇండియా కఠినంగా స్పందిస్తుందని హెచ్చరించారు. ప్రస్తుత సంక్షోభ పరిస్థితుల్ని ఆసరాగా చేసుకుని, ఇండియాపై పాకిస్తాన్ ఎలాంటి కుట్రలకు తెరతీసినా.. భారత్ నిర్ణయాత్మక చర్యలకు దిగుతుందన్నారు. కేరళలో జరిగిన సైనిక్ సమ్మాన్ సమ్మేళన్ కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాకిస్తాన్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా పూర్తి కాలేదన్నారు. యూరి దాడి తర్వాత సర్జికల్ స్ట్రైక్, పుల్వామా దాడి తర్వాత వైమానిక దాడులు, పహల్గాం దాడి తర్వాత ఆపరేషన్ సిందూర్.. ఇలా పాక్ దాడిచేసిన ప్రతిసారి గట్టి సమాధానం ఇచ్చాం అని రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు. పహల్గాం దాడి జరిగి దాదాపు ఏడాది కావస్తోంది. గత ఏడాది ఏప్రిల్



22న పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన సంగతి తెలి సిందే. ఈ ఘటనలో 25 మంది పర్యాట కులు మరణించారు. అయితే, రాజ్‌నాథ్ సింగ్ తాజాగా పాకిస్తాన్‌పై చేసిన ఆరోపణలు ఆసక్తి కలిగిస్తున్నాయి.పాకిస్తాన్ ఏదైనా కుట్రకు పాల్పడబోతుందని సమాచారం ఉందా అనే సందేహాలు మొదలయ్యాయి. పాక్ ఎలాంటి ప్రయత్నం చేస్తోందనేదానిపై రాజ్‌నాథ్ సింగ్ క్లారిటీ ఇవ్వలేదు. ఇటీవల ఇండియాపై పాకిస్తాన్ కూడా సంచలన ఆరోపణలు చేసింది. ఢిల్లీలో పట్టుబడిన పాకిస్తానీయులను అడ్డుపెట్టుకుని పాకిస్తాన్‌పై ఇండియా ఏదో ఆపరేషన్ ప్లాన్ చేస్తున్నట్లుందని అక్కడి మీడియా ఆరోపించింది. అయితే, ఈ ఆరోపణలకు ఎలాంటి ఆధారాల్ని పాక్ చూపలేకపోయింది.

# కాంగ్రెస్ తోనే సంక్షేమం సాధ్యం...

భువనగిరి : కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. భువనగిరి పట్టణంలోని 35 వార్డులలో ప్రజా పాలన పట్టణ ప్రణాళికలో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి అధ్యక్షతన నిర్వహించిన సభలలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఆసరా పెన్షన్లు, రైతు భరోసా, భీమా పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు. గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాతే ప్రజలకు రేషన్ కార్డులు అందాయని గుర్తు చేశారు. గతంలో భువనగిరి జిల్లా కేంద్ర ఆసుపత్రిలో ఎలాంటి సదుపాయాలు లేవని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాతే 60 మంది వైద్యులతో సూపర్ స్పెషాలిటీ వైద్యం రోగులకు అందుతుందన్నారు. రూ. 25 కోట్ల తో జిల్లా కేంద్ర ఆసుపత్రిలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. రోగులకు ఐ సి యూ సేవలతో పాటు ఆక్సిజన్ సదుపాయాలు అందుతున్నాయని గుర్తు చేశారు. రాష్ట్రం లో ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు అవుతు న్నాయని గుర్తు చేశారు. . ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ , వైస్ చైర్ పర్సన్, పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ జహంగీర్ గా, కౌన్సిలర్లు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ , మునిసిపల్ కమిషనర్, సిబ్బంది పాల్గొన్నారు.

# భార్యతో ఏకాంతంగా ఉన్న ఫోటోల్ని పంపి టార్చర్

హైదరాబాద్, చాలా సందర్భాల్లో వీడు మనిషి కాదు మృగం అనేస్తాం. కానీ.. ఈ ఉదంతంలోని సైకోను అలా అంటే.. జంతువులను కూడా అవమానించినట్లే. ఎందుకంటే.. ఇలాంటి సైకో చేసే పనులు ఏ పశువు కూడా చేయదు. చివరకు మృగం సైతం ఈ తరహా వ్యవహారశైలి ఉండదు. రెండు రోజుల క్రితం హైదరాబాద్ లోని కూకట్ పల్లి పరిధిలోని ఒక వివాహిత తన ఇద్దరు పిల్లల్ని చంపి తాను ఆత్మహత్య చేసుకున్న ఉదంతం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి పోలీసులు జరిపిన విచారణలో షాకింగ్ నిజాలు వెలుగు చూశాయి. పోలీసులు సైతం సైకో భర్త తీరుకు విస్మయానికి గురవుతున్నారు. మనిషి అనేటోడు ఇలా కూడా చేస్తాడా? అన్నట్లుగా అతడి తీరు ఉండటమే దీనికి కారణం.షాకింగ్ నిజం ఏమంటే.. పదిహేనేళ్ల క్రితం ప్రేమ పేరుతో వెంటపడి పెళ్లి చేసుకున్నాడు. వారికి ఇద్దరు పిల్లలు పుట్టి.. పెద్దవాళ్లు అవుతున్న వేళలో.. మరో యువతితో ప్రేమలో పడ్డానని చెప్పటమే కాదు.. పెళ్లి చేసుకుంటానని బలవంతం చేసేవాడు. దీనికి భార్య ఒప్పుకోలేదు. నిన్ను చేసుకున్నట్లే.. ఆమెను చేసుకుంటానని చెప్పేవాడు. తన రెండో భార్య కూడా తమతోనే ఉండాలని.. ఒకవేళ తాను చెప్పినట్లు వినకుంటే బతకనీయనంటూ వేధింపులకు గురి చేసేవాడు.రెండో పెళ్లికి భార్య వ్యతిరేకిస్తున్నా ఆమెను పెళ్లి చేసుకున్నాడు .. ఆమెతో ఏకాంతంగా ఉన్న ఫోటోలు.. వీడియోలను మొదటి భార్యకి పంపి టార్చర్ పెట్టేవాడు. ఇది సరిపోదన్నట్లు తనకు నచ్చినప్పుడు ఇంటికి రావటం..నానా మాటలు అనటం.. ఆ పై కొట్టటం చేసేవాడన్న విషయాల్ని పోలీసులు విచారణలో గుర్తించారు. వీరి గొడవకు స్థానికులు సైతం కలుగజేసుకొని ఇద్దరిని సముదాయించేవారు. భర్త వేధింపులు అంతకంతకూ పెరిగిపోవటంతో భర్తతో తనకు విడాకులు కావాలని కోరుతూ గ్రామంలోని పెద్దల వద్దకు వెళ్లి పంచాయితీ పెట్టింది.అప్పుడు మాత్రం భార్యతో బుద్ధిగా ఉంటానని.. ఇకపై ఏ తప్పు చేయని పెద్దలను నమ్మిస్తూ వచ్చిన భర్త.. తీరా హైదరాబాద్ కు వచ్చిన తర్వాత మాత్రం అందుకు భిన్నంగా ప్రవర్తించేవాడు. గత నెల 29న కూడా ఊళ్లోని పెద్దల వద్దకు పంచాయితీకి వెళ్లిన ఆమెకు.. భర్తతోనే ఉండాలని.. సర్దుకుపోవాలని చెప్పటంతో వేరే దారి లేక నిరాశతో తిరిగి వచ్చేసింది. సోమవారం రాత్రి హైదరాబాద్ కు వచ్చిన భార్యని ని పిల్లల ముందే దారుణంగా కొట్టిన భర్త.. నిన్నూ పిల్లల్ని చంపేస్తానని బెదిరించినట్లుగా తెలుస్తోంది. అదే విషయాన్ని రాత్రి ఆమె , అలానే ఆమె పెద్దకొడుకు వేర్వేరుగా బంధువులకు వాట్సాప్ లో వాయిస్ మెసేజ్ పెట్టారు. ఆ తర్వాత ఏమైందో కానీ.. పక్క రోజున పిల్లలు ఇద్దరిని చంపేసి.. తాను ఆత్మహత్య చేసుకుంది.

# ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి: మంత్రి కోమటిరెడ్డి




నల్గొండ : ప్రజా సమస్య ల పరిష్కారానికి ప్రజా పాలన –ప్రగ తి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమా న్ని అమలు చేస్తున్నట్లు రాష్ట్ర రో డ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శా ఖల మంత్రి కో మటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అయన నల్గొం డ జిల్లా తిప్పర్తి మండల కేంద్రంలో రైతువేదిక ఆవరణ లోని ర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప ణాళిక గ్రామసభకు ము ఖ్యఅతిథిగా హాజరయ్యారు. రానున్న మూడేళ్లలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు, సన్న బియ్యం వంటి సంక్షేమ పథకాలను అమలు చేసి గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలను పరిష్కరిస్తామని, అందుకే ప్రజా పాలన– ప్రగ తి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని అమలు చేస్తు న్నట్లు మంత్రి తెలిపారు. విద్యాభివృద్ధిలో భాగంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రె సిడెన్షియ ల్ పాఠశాలలతో పాటు, తెలంగాణ మోడల్ స్కూ ల్ లను నిర్మి స్తున్నా మని ఈ పాఠశాలలకు విద్యార్థులను తీ సుకువెళ్లేందుకు బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేస్తున్నా మని, నియోజకవర్గానికి ఒక మో డల్ స్కూల్ ఏర్పాటు చే స్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 6గ్యారం టీలతో పాటు, నూతనంగా ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని అమలు చే స్తున్న దని, రాష్ట్రంలోని మూడు కోట్ల 15లక్షల మంది ప్ర జ లకు లాభం చేకూరేలా దేశంలో ఎక్కడా లేనివిధంగా ఈ ప థకం అ మలు చేయనుందని, ప్రమాదంలో లేదా జబ్బుల తో ఎవరైనా చనిపోతే ఇందిరమ్మ జీవిత బీమా అమ లవు తుందని, ఏప్రిల్ ఒకటి నుండి ఈ పథకం ప్రారంభమైనట్లు ఆ యన చెప్పారు. అలాగే ఎల్ కెజి నుండి ఇంటర్మీ డి యట్ వరకు విద్యార్థు లకు ప్రతి రో జు అల్పాహారం అందించే కొత్త పథకాన్ని కూ డా అమలు చేయనున్నామని, దివ్యంగులకు బ్యాటరీ ఆప రేటెడ్ వాహనాలు అందిస్తు న్నామని, రైతులు సేంద్రియ వ్య వ సాయంతో పాటు, ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారిం చాలని కో రా రు. తిప్పర్తి మండల కేంద్రంలో 60 లక్షలతో సి సి రోడ్లు నిర్మించడం జ రిగిందని, మండలంలోని ప్రతి ఎక రాకు సాగునీరు ఇస్తున్నామని, 6 కోట్ల రూపాయలతో జూని యర్ కళాశాల మంజూరు చేసామని, 26 కోట్ల రూపాయ ల తో ప్రాథమిక వై ద్య ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చే యడం జరిగిందని, ఇందుకు సం బంధించి జీవో త్వరలో రానుంద ని, 15 రోజుల్లో టెం డర్లు పిలిచి అ న్ని సేవలు అందించేలా పీహెచ్సీ ని తీర్చిదిద్దుతామని, అలాగే కనగల్ లో సైతం పిహెచ్ సిని మంజూరు చేసినట్లు చెప్పారు. మండలంలో గతంలో 100 మంది కి డబుల్ బెడ్ రూమ్ ఇం డ్లు మంజూరు చేయడం జరిగిందని, నిధులు లేనందున మ ధ్యలో నిర్మాణాలు ఆగిపోయాయని, వాటికి నిధులు మం జూరు చేయిస్తామని, నెల రోజుల్లో గృహప్రవేశాలకు ఏర్పా టు చేయాలని కలెక్టర్ ను ఆదే శిం చారు. 100 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల గృహప్రవేశాల కోసం తన సొంతంగా ప్రతి ఇం టికి 20వేల రూ పాయలు ఇస్తానని మంత్రి హామీ ఇచ్చారు. వీటితోపాటు, ఇదివరకే 130 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చామన్నారు. మండలంలో గ్రామ సమాఖ్య భవ నాలను నిర్మిస్తున్నామని ,సిసి రోడ్లు, డ్రైనేజీ లతో పాటు సాగునీరు అందించే కా లువల మరమ్మతులకు మూడున్న ర కోట్ల రూపాయలు వెచ్చించి లై నింగ్ చేపట్టామని, మండల కేంద్రం లో గ్రామ పంచాయతీ భవనం పా తబడి పోయినందున 70 లక్షల రూపాయల వ్యయంతో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ని ర్మించేందుకు స్థలాన్ని చూ డాల్సిందిగా ఆయన జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. మహిళా సంఘాలను ఆర్థికం గా బ లోపేతం చేసేందుకు తి ప్పర్తి మండ లానికి రెండు బస్సులు ఇచ్చేందుకు మంత్రి హా మీ ఇచ్చారు. అలాగే పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తామని, మ హిళలకు ఇదివరకే వడ్డీ లేని రుణాలు ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. మండలం సమాఖ్య ద్వారా 3ధాన్యం కొనుగోలు కేంద్రా లు ఏర్పాటు చేసేందుకు మహిళా సంఘా లు ముందుకు రాగా, అందుకు వెంటనే మంత్రి స్పందిస్తూ మహిళా సంఘాల చేత మూడు దాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పా టుకు చర్యలు తీసుకోవాలని డిఆర్ డిఓను ఆదే శిం చారు. తిప్పర్తి మండల కేంద్రానికి త్వరలోనే రాష్ట్ర ముఖ్య మంత్రిని తీసుకు రానున్నట్లు మంత్రి వెల్లడించారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ మండలంలో 100 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూము లు ఇండ్లు ఇవ్వగా గతంలో నిధుల చెల్లింపుతో ఆగిపోయా యని మం త్రి ఆదేశంతో తక్కిన నిధులను వెచ్చించి త్వరగా నిర్మాణం పూర్తి చే సి గృహప్రవేశాలకు చర్యలు తీసుకుంటామని తెలి పారు. ఇటీవలే మహిళలు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా 10 వేల కోట్ల రూపా యల మైలురాయిని అధిగమించా రని ,మండలంలో 352 కొత్త రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా సన్న బియ్యం ఇస్తున్నామని, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జ రిగిందని, మహి ళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఇంది రా మ హిళ శక్తి ద్వారా అనేక కార్య క్రమాలు అమలు చేస్తున్నా మ ని, రై తులకు రైతు భరోసా నిధులను ఇటీవల ప్రభుత్వం అందించిందని, నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పం చ్ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు అధికారుల సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని, స్థానికంగా సర్పంచుల వ్యవస్థ చా లా ముఖ్యమని అన్నారు. పేద కుటుంబాలకు ,అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ లబ్ధి అందించేం దు కు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహిం చిన గ్రామ సర్పంచ్ రజి త రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా రైతు భరోసా, రైతు బీమా, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు, ఉ చిత విద్యుత్తు, ఎల్పిజి తదితర ప థకా ల కింద లబ్ధి పొందిన లబ్ధిదారులు వారు పొందిన లబ్ధిని తెలి య జేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తె లియజేశారు. స్థానిక సంస్థల ఇ న్చార్జ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జెడ్పి సీ ఈఓ ప్రేమ్ కరణ్ రె డ్డి, ఇతర జిల్లా అధికారులు, తది తరు లు ఈ కార్యక్రమా నికి హాజరయ్యారు.

# అంతర్రాష్ట్ర చైన్ స్నాచింగ్ ముఠా అరెస్ట్




వరంగల్,: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకొని చైన్ స్నాచింగ్ చోరీలకు పాల్ప డుతున్న తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఇద్దరి నిందితులను వరంగల్ సిసిఎస్, హన్మకొండ పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు..పట్టుబడిన నిందితుల నుండి పోలీసులు 15 లక్షల 20 వేల రూపాయల విలువగల 95గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు ఒక ద్వి చక్ర వాహనం, రెండు సెల్ ఫోన్ల ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చైన్ స్నాచింగ్ కేసుల్లో నిందితులను పట్టుకొని చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, అడిషనల్ క్రైమ్ డీసీపీ జి. బాల స్వామి, క్రైమ్ ఏసీపీ పి. సదయ్య, హన్మకొండ ఏసీపీ పి. నర్సింహరావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ లు ఏ . రాఘవేందర్, కె .రామకృష్ణ , హన్మకొండ ఇన్స్పెక్టర్ శివ కుమార్, సుబేదారీ ఇన్స్పెక్టర్ రంజిత్, హన్మకొండ ఎస్ ఐ కిశోర్, ఏఏఓ సల్మాన్ పాషా, సిసిఎస్ హెడ్ కానిస్టేబుల్లు మహే శ్, జంపయ్య, కానిస్టేబుల్లు మధుకర్, చంద్రశేఖర్, హన్మంతు, ఐ టీ కోర్ కానిస్టేబుల్ నగేష్, కేయూ, హన్మకొండ క్రైమ్ కానిస్టేబుల్లు జితేందర్, రమణ లను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అభినందించారు. ఇండ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలు అరెస్ట్ తాళం వేసిన ఇళ్లల్లో చోరిలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను హనుమకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి నుండి పోలీసులు కుమారు పది లక్షల రూపాయల విలువ గల 35 గ్రాముల బంగారు ఆభరణాలు, రెండు లక్షల నగదు, టీవీలు, ల్యాప్టాప్లు, కెమెరాలు, మొబైల్ ఫోన్లు, గడియారాలు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను స్వాధీనం చేసు కున్నారు. నిందితులను పట్టుకో వడంలో చాకచక్య ప్రదర్శించి ప్రాపర్టీ రికవరీ చేసిన హనుమకొండ ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్, ఎస్ ఐ పరశురాములు, క్రైమ్ పార్టీ అశోక్, రవుఫ్ లను సీపీ అభినందించారు.

# వరంగల్ సబ్ రిజిస్టర్ కార్యాలయంపై ఏసీబీ దాడి..

వరంగల్: కాజీపేట పట్టణం 100 ఫీట్ల రోడ్డు ఉన్న హనుమకొండ సబ్ రిజి స్టర్ కార్యాలయంపై ఏసీబీ అధి కారులు ఆకస్మికంగా దాడి చేయడంతో సం చలనం నెలకొంది. డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ రైటర్లు అంతా తాళాలు వేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. రిజిస్ట్రేషన్ కార్యాలయం మూసివేసి లోపల ఏసీబీ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఈ ఆకస్మిక దాడి జరిగినట్లు సమాచారం. ఏసీబీ బృందం కార్యాలయంలోని డాక్యు మెంట్లు, రికార్డులు, లెక్కలు సమగ్రంగా పరిశీలిస్తోంది. ఇంకా ఏయే అనుమా నాస్పద అంశాలు వెలుగులోకి వస్తాయనేది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ప్రస్తుతం కార్యాలయం వద్ద ఉ ద్రిక్త వాతావరణం నెలకొన్నట్లు స్థానికు లు తెలిపారు. ఏసీబీ అధికారులు తని ఖీలు పూర్తి చేసి వివరాలు వెల్లడిం చనున్నారు.

# సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన మేయర్

ఖమ్మం : ఖమ్మం కార్పొరేషన్ 46వ డివిజన్ లో మంత్రి తుమ్మల నాగే శ్వరరావు సహకారంతో రూ. 29.50 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో నిర్మించబోవు సిమెంట్ రోడ్లు పనులను ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల అవసరా లకు అనుగుణంగా అభివృద్ధిని వారికి అందించడమే మంత్రి తుమ్మల ధ్యేయం అని అన్నారు. స్థానిక కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి మురికి కాల్వలు, సిసి రోడ్ల నిర్మాణానికి సహకరిస్తున్న మంత్రి తుమ్మలకి, మేయర్ కి, కమిషనర్ కి, మున్సి పల్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, ఓబీసీ నగర అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, కురుమ సంఘం అధ్యక్షుడు మరాటి రమేష్, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు కన్నం రమేష్, శాలివాహన సంఘం అధ్యక్షుడు శనిగరం ఉప్పలయ్య, రజక సంఘం అధ్యక్షుడు గోనెల రవిశంకర్ నాయకులు దయ్యాల నాగేశ్వరరావు, కాటం యాదయ్య పాల్గొన్నారు.

# నియోజకవర్గ సాధనలో ముందుంటా: ఎమ్మెల్యే సామెల్



తుంగతుర్తి : రాబోయే అసెంబ్లీ నియో జకవర్గాల పునర్విభజనలో మోత్కూర్ నియోజకవర్గ సాధన కోసం ఈ ప్రాంత బిడ్డగా తాను ముందుంటానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు . మున్సిపల్ కేంద్రంలోని ఎల్. ఎన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో మోత్కూర్ నియోజవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో మోత్కూర్, గుండాల, అడ్డగూడూరు, ఆత్మకూర్ మండలాలకు చెందిన అన్ని రాజకీయ పక్షాల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే సామెల్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే సామెల్ మాట్లాడుతూ తాను ఈ ప్రాంతంలో పుట్టి , ఇక్కడే చదివానని, ఈ ప్రాంతం పై మక్కువతో మోత్కూర్ నియోజకవర్గ సాధన కోసం రాజకీయాలకతీతంగా కృషి చేసినందుకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. గతంలో నియోజకవర్గాల పునర్విభజన లో మోత్కూర్, అడ్డగూడూర్ మండలాలు తుంగతుర్తి నియోజకవర్గంలో కలవగా ,ఆత్మకూరు, గుండాల మండలాలు ఆలేరు నియోజకవర్గంలో కలిసి ఈ ప్రాంత అభివృద్ధి, రాజకీయ ఆస్తిత్వం కొంతమేరకు దెబ్బతింద న్నారు. ఇకనైనా మోత్కూర్ నియోజకవర్గం సాధించుకునేందుకు మంత్రులు, సీఎం రేవంత్ వద్దకు తన ఆధ్వర్యంలో తీసుకెళ్లి స్వయంగా ఒప్పించి నియోజకవర్గాన్ని సాధిద్దాం అన్నారు. ఈ సందర్భంగా ఆయా రాజకీయ పార్టీల నాయకులు, ఉద్యమ కారులు, పాత్రికేయులు, పలు సంఘాల నాయకులు నియోజకవర్గ సాధన పై తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. పార్లమెంట్ లో బిల్లు పాస్ అనంతరం డీ లిమిటేషన్ కమిటీ తో పాటు ఎమ్మెల్యే, ఎంపీ, కలెక్టర్, కేంద్ర మంత్రుల కు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం కి వినతి పత్రాలు అందించాల న్నారు. త్వరలోనే కార్యాచరణ రూపొందించి నియోజకవర్గ సాధనలో ప్రజలను భాగస్వాములు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉ ందన్నారు. సీనియర్ జర్నలిస్టు కాయితాల నర్సిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మార్కెట్ చైర్మన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ చైర్మన్ లు మందడి రామకృష్ణారెడ్డి, చిప్పలపల్లి మహేంద్రనాథ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీధర్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది రహీం, తెలంగాణ ఉద్యమ గేయ రచయితలు అభినయ శ్రీనివాస్, కోదారి శ్రీనివాస్, జర్నలిస్టులు ఎస్ ఎన్ చారి, ధబ్బేటి సోంబాబు, అఖిల పక్షం నాయకులు పైళ్ల సోమిరెడ్డి, డా గుర్రం లక్ష్మి నర్సింహారెడ్డి, వంగాల సత్యనా రాయణ, మర్రి అనిల్, గుజ్జ సోమ నర్సయ్య, ఎం డి ఖలీల్, పొన్నెబొయిన రమేష్, జంగ శ్రీను, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, గుండగొని రామచంద్రు, ఎన్ జోజి, యాణాల దామోదర్ రెడ్డి, చెడే చంద్రయ్య, బొల్లు యాదగిరి, బుర్రు అనిల్, రాజు, సత్యం గౌడ్, బుర్ర శ్రీనివాస్, బొట్టు అబ్బయ్య, కురాకుల వెంకన్న, సురారం యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ చిత్రపటానికి క్షీరాభిషేకం

సూర్యాపేట, : కాంగ్రెస్ ప్రభుత్వ హ యా ంలో అన్ని వర్గాలకు రక్షణ లభిస్తుం దని సూర్యాపేట బార్ అసోసి యేషన్ అధ్యక్షులు నూకల సుదర్శన్ రెడ్డి పేర్కొ న్నారు. జిల్లా కోర్టు సముదా యంలో సూర్యాపేట మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి షఫీ ఉల్లా తో కలిసి మార్చి 30న కాంగ్రెస్ ప్రభుత్వం అడ్వకేట్ ప్రొటెక్షన్ ఆక్ట్ ను అమలుపరిచిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి మాట్లాడా రు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 35వేల మంది న్యాయవాదులలో 100 మంది వివిధ రకాల కక్షలు కార్పన్యాలు వివా దాల ద్వారా భౌతికదారులకు పాల్పడడం, చంపబడినట్లు పేర్కొన్నారు. కక్షిదారుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే న్యాయవాదులపై కేసులు పెట్టడం భౌతిక బాడులకు పాల్పడి అంతమొందించడం సమంజసం కాదని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్క న్యాయవాది కుటుంబాల రక్షణ కోసం చట్టం చేసిన అందరం ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. మునిసిపల్ వైస్ చైర్ పర్సన్ ఎండి షఫీ ఉల్లా మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలో సబ్బండ వర్గాలు ప్రశాంత జీవనం కొనసాగి ంచే వెసులుబాటు ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసి చూపిం చారని, తెలంగాణ రాష్ట్రంలో న్యాయ వాదుల పరిరక్షణ కోసం కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ వారి చిత్రపటాలకు క్షీరాభిషేకం చే శారు. ఈ కార్యక్రమంలో న్యాయ వా దులు బాలరాజు, సరిత, పల్లా పరమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం- మంత్రి కొండా సురేఖ



వరంగల్ : ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికత పనిచేస్తుందని, రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. వర్ధన్నపేట మండలం కొత్తపెల్లి గ్రామంలో నిర్వహి ంచిన ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ పై గ్రామసభ నిర్వ హిం చారు. మంత్రితోపాటు వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవిలు హాజరై ప్రభుత్వ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రతి ష్టా త్మకంగా 99 రోజుల కార్యాచరణలో గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమం తీసుకుందన్నారు గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకుని గ్రామ సమస్యలు అధికారులకు తెలిపి పరిష్కరించుకోవచ్చు అన్నారు. మహిళల సాధికారత కోసం స్వయం సహాయక సంఘాల బలోపేతం, వడ్డీ రహిత రుణాలు, ఆర్థిక సహాయం వంటి పథకాలు అమలు చేస్తున్నామన్నారు . రైతుల సంక్షేమం కోసం రైతు బంధు, రైతు బీమా పెట్టుబడి సహాయం, బీమా రక్షణ కల్పిస్తున్నామన్నారు ఆర్గానిక్ వ్యవసాయానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందించి బాలల ఆరోగ్యాన్ని కాపాడుతున్నామని, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు ప్రత్యేక పోషకాహార పథకాలు అమలు చేస్తున్నా మని తెలిపారు. ఈ సందర్భంగా వర్ధన ్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో అమలుపరిచేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రణాళిక కార్యక్రమాలు ప్రజల వద్ద జరగాలని అధికారులను ప్రజా ప్రతిని ధులను గ్రామస్థాయికి పంపించారన్నారు. గ్రామ సమస్యలు పరిష్కారంతోపాటు ప్రజల అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు సమస్యలు తెలుసుకుని ప్రణాళికతో అభివృద్ధి పథంలోకి నడిచేందుకు ఈ గ్రామసభలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారా గ్రామాలు, పట్టణాల్లో మౌలిక. వసతులు. ఏర్పాటు చేసుకోవచ్చన్నారు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు రెండు సంవత్సరాలు కాలంలోనే ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ ప్రతిపక్షాలకు ఇవి కనబడకుండా విమర్శలు అభివృద్ధిని అడ్డుకోవడమే వారు పనిగా పెట్టుకుని పక్కదారి పట్టిస్తున్నారని, ప్రజలు గమనిస్తున్నారు గ్రామాలలో పట్టణంలో జరుగు కార్యక్రమాలకు ప్రజలు హాజరై వారి సమస్యలు తెలిపి అభివృద్ధి కోనం పనిచేస్తున్న ప్రభుత్వాన్నీ ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, ఎంపీడీవో వరంగల్ ఆర్డీవో సుమ, వర్ధన్నపేట వెంకటరమణ, గ్రామ సర్పంచి కౌడగాని సునీత రాజేష్ ఖన్నా, ఐనవోలు దేవస్థానం చైర్మన్ కమ్మగొని ప్రభాకర్ గౌడ్, ఇల్లంద మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వెంటనే మరమతులు చేపట్టాలి: కలెక్టర్



యాదాద్రి భువనగిరి : వంద శాతం కాన్పులు ప్రభుత్వ దవాఖానాల్లోనే అయ్యే విధంగా వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు కృషి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. రామన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానను ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఫార్మసీ స్టోర్ను పరిశీలించి అన్ని మందులు ఉన్నాయా.. అన్ని మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆనంతరం రిజిస్ట్రేషన్, ఓపీ, ల్యాబ్ను పరిశీలించారు. దవాఖాన భవనంను, డ్రైనేజి వ్యవస్థను పరిశీలించి వెంటనే మరమతులు చేపట్టాలని టీఎస్ ఐఎండీసీ డీఈని ఆదేశించారు. దవాఖాన పరిధిలోని పీహెచ్సీల వైద్యులు. ఏఎన్ఎంలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గత సంవత్సరంలో ప్రభుత్వ, ప్రైవేటు దవాఖానాల్లో జరిగిన కాన్పుల వివరాలను పీహెచ్సీల వారీగా సమీక్షించారు. 50 శాతం కన్న ఎక్కువ కాన్పులు ప్రైవేటు దవాఖానాల్లోనే జరగడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. డీసీహెచ్, డీఎంహెచ్లు ప్రతినెల మొదటి వారంలో కాన్పులపై సమీక్ష సమావేశం నిర్వహించి రిపోర్టు తనకు అందజేయాలని ఆదేశించారు. దవాఖాన ప్రాగణంలో చెట్లను పెట్టి సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ గరిక సత్యనారాయణకు సూచించారు. కలెక్టర్ వెంట డీసీ హెచ్ఎస్ చిన్నా నాయక్, బాఎంహెచ్ఓ మనోహార్, తాసీల్దార్ లాల్బహదూర్, ఎంపీడీఓ రాములు, దవాఖాన సూపరింటెండెంట్ శ్వేత ప్రియాంక ఉన్నారు.

Printed, Published and Owned by SAYED PASHA Printed at MUSKAN PRINTERS, H.No. 5-12-391/1/1, Srinivas Colony BTS Nalgonda, Dist. Nalgonda. Pin-508001, Telangana State,
Published From: MUSKAN PRINTERS, H.No. 5-12-391/1/1, Srinivas Colony BTS Nalgonda, Dist. Nalgonda. Pin-508001, Telangana State.
Editor: SAYED PASHA, RNI No. RNI NO. TEITEL 2010/34557, Cell: 9849758280